


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబరు 29, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

# ప్రలోభాలపై 24X7నిఘా!

**చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనం తనిఖీ: సీఈఓ వికాస్‌రాజ్**

**ముగిసిన ప్రచార గడువు అమల్లోకి నిషేధాజ్ఞలు, 144 సెక్షన్**

**ఒపీనియన్ పోల్స్‌పై నిషేధం.. బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లపై కూడా..**

**ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా పోలింగ్ ముగిసిన అర్ధగంట తర్వాతే**

హైదరాబాద్: 'ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా మంగళవారం రాత్రి మొదలు నిరంతర పర్యవేక్షణ పోలింగ్ పూర్తయ్యే వరకూ కొనసాగుతుంది. ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని ఆదేశించాం. ప్రతి ఫిర్యాదుపై దగ్గర్లోని వీడియో సర్వేలన్స్ బృందాలు వెళ్లి విచారణ చేస్తాయి.'అని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. ఓటర్లకు డబ్బులు, మద్యం, ఇతర కానుకల పంపిణీని కట్టడి చేసేందుకు కంట్రోల్ రూమ్ ద్వారా 247 పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. అన్ని చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా కంట్రోల్ రూమ్స్ నుంచి పర్యవేక్షిస్తామని చెప్పారు. రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లను మంగళవారం ఆయన బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. ఎన్నికల ప్రచారానికి తెరపడిందని, మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైందని వికాస్



ప్రకటించారు. రాజకీయ, ప్రచార కార్యక్రమాలపై నిషేధాజ్ఞలతో పాటు 114 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన స్థానికేతరులందరూ నియోజకవర్గాలను విడిచి తక్షణమే వెళ్లిపోవాలని ఆదేశించారు

## ప్రతి పార్టీ నిషేధాజ్ఞలు పాటించాలి

నిషేధాజ్ఞలను అనుసరించాలనీ, టీవీ, సినిమా, రేడియో వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయకూడదనే నిబంధనలను పాటించాలని అన్ని రాజకీయ పార్టీలకు వికాస్‌రాజ్ సూచించారు. ఒపీనియన్ పోల్స్‌పై నిషేధం ఉంటుందన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధ గంట వరకు ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ప్రకటించరాదని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ఎలాంటి రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదన్నారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆమోదంతోనే పత్రికల్లో ప్రకటనలు జారీ చేయాలని సూచించారు. బల్క్ ఎస్‌ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌స్‌లపై నిషేధం ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి పార్టీల స్టార్ క్యాంపైనర్లు పత్రికా సమావేశాలు పెట్టరాదని, మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వరాదని స్పష్టం చేశారు

### తెలుగు రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరిక...

# నాలుగు రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్** : తెలంగాణ వాతావరణ శాఖాధికారులు హెచ్చరికలు జారీ చేసింది. నవంబర్? 28 నుంచి నాలుగు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. దక్షిణ అండమాన్ సమీపంలోని బంగాళాఖాతంలో మలక్కా జలసంధిలో సోమవారం ( నవంబర్? 27) అల్పపీడనం ఏర్పడింది. ఇది రేపు ( నవంబర్?29) పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో తుపానుగా మారనుంది. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజుల పాటు ( నవంబర్? 28 నుంచి) తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సిరిసిల్ల, జనగాం, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు. హైదరాబాద్‌లో

వివరాలు 2లో..

# తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్..

## సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు

### తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్

### సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు

### ఆరు గ్యారెంటీలను అమలు చేస్తం

### మీతో నాది కుటుంబ సంబంధం

### మల్కాజిగిరి రోడ్ షోలో రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని రాహుల్ గాంధీ అన్నారు. ఇవాళ మల్కాజ్ గిరిలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలతో తమది రక్త సంబంధమని, కుటుంబ బంధమని చెప్పారు. ఇందిరా గాంధీ నుంచి తమ వరకు ఆత్మ సంబంధమని అన్నారు. కుట్రలు, హింస లేని భారత్ కోసం తాను భారత్ జోడో యాత్ర చేసినట్టు చెప్పారు. తనపై మోదీ ప్రభుత్వం 24 కేసులు పెట్టిందని, తనకు ఇచ్చిన క్వార్టర్ ను వాపస్ తీసుకుందని చెప్పారు. తెలంగాణలో ఇంత అవినీతి జరుగుతున్న కేసీఆర్ పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు కేసులు పెట్టడం లేదని



ప్రశ్నించారు. ఈడీ, ఐటీ, సీబీఐ కేసులెందుకు పెట్టడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ ఒక్కటేనని రాహుల్ పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా

# అమెరికాపై ఉపగ్రహ నిఘా పెట్టిన కిమ్

### కిందటి వారం అంతరిక్షంలోకి నార్త్ కొరియా స్పై శాటిలైట్

### వైట్ హౌస్, పెంటగాన్ ఫొటోలు తీసిందని వెల్లడి

### ఉపగ్రహం, అది తీసిన ఫొటోలపై కొరవడిన స్పష్టత



**హైదరాబాద్** :నార్త్ కొరియా సుప్రీం లీడర్ కిమ్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. తాము అంతరిక్షంలోకి పంపిన నిఘా ఉపగ్రహం అమెరికా అధ్యక్ష భవనాన్ని ఫొటోలు తీసిందని చెప్పారు. వైట్ హౌస్ తో పాటు పెంటగాన్, అక్కడికి దగ్గర్లోని నావల్ బేస్ ల ఫొటోలను మంచి క్లారిటీతో తీసిందన్నారు. గ్వామ్, పెరల్ హార్బర్ సహా పలు కీలక ప్రాంతాలకు సంబంధించిన ఫొటోలను తీసి పంపించిందని చెప్పారు. సుప్రీం లీడర్ కిమ్ ను కోట్ చేస్తూ నార్త్ కొరియా ప్రభుత్వ మీడియా ఈ వివరాలను వెల్లడించింది. కిందటి వారం నార్త్ కొరియా ఓ నిఘా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించింది.

వివరాలు 2లో..

# ఎవడయ్యా హైదర్.. ఎవడికి కావాలి హైదర్..?

- బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మారుస్తామన్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్ పేరును మార్చడంలో తప్పేముందని ప్రశ్న
- బానిస మనస్తత్వాలతో కూడిన ప్రతి పేరును మారుస్తామని వ్యాఖ్య



**హైదరాబాద్** :తెలంగాణలో బీజేపీ అధికారం లోకి వస్తే అధికారంలోకి వస్తే హైదరా బాద్ హైదర్ పేరు పేరును మారుస్తామని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎవడు హైద ర్ అని అని ఆయన ప్రశ్నించారు. ఈ నగరానికి హైదర్ పేరు అవసరమా? అని అడిగారు. హైదర్ ఎక్కడి నుంచి వచ్చాడని, ఎవడికి కావాలి హైదర్ అని ప్రశ్నించారు. బీజేపీ

వివరాలు 2లో..

### చంద్రబాబును కలవాలని

# కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నం చేశారు

- ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతోందనే విషయం కేసీఆర్ కు అర్థమయిందన్న నారాయణ
- అందుకే చంద్రబాబును కలిసే ప్రయత్నం చేశారని విమర్శ
- బాబు అరెస్ట్ తర్వాత కేసీఆర్, కేటీఆర్ తీరును అందరూ గమనించారని వ్యాఖ్య



ఎల్లుండి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ ఉండే అవకాశాలు ఉండటంతో ఈ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారాయి. తెలంగాణలోని టీడీపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నాయనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును కలిసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రయత్నించారని..

వివరాలు 2లో..



# వారికి అవగాహన లేదు

### రాహుల్, ప్రియాంకలపై కిషన్‌రెడ్డి ధ్వజం

### బీజేపీ కనుసన్నల్లో మజ్లిస్ పని చేస్తుందన్న వ్యాఖ్యలపై ఆగ్రహం

### కుటుంబ పార్టీలను బహిష్కరించాలని పిలుపు

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు రాజకీయంగా కనీస అవగాహన లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. మజ్లిస్.. బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తుందన్న రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. రాహుల్ గాంధీ కనీసం వచ్చేముందైనా.. వాస్తవాలు తెలుసుకోవాలి కదా? అని నిలదీశారు. 'మజ్లిస్‌ను పెంచిపోదించింది మీ కుటుంబం. ముస్లింలీగ్ ను ఈ దేశంలో ఎవరు పెంచి పోషించారు.. ఎవరి కారణంగా దేశ విభజన జరిగింది.. వీటన్నింటికీ మీ కుటుంబమే కారణం కాదా?'అని రాహుల్‌గాంధీని ప్రశ్నించారు.

# మిర్యాలగూడ త్రిముఖ పోరులో గెలిచేది ఎవరో

## యువత ,మైనార్టీలపైనే అన్ని పార్టీల నజర్

ల మిర్యాలగూడ, నవంబర్ :- 28 (వార్త మిర్రర్ ప్రతినిధి )ఱుఱు- ఎన్నికల ప్రచార ఘటం ముగిసింది. గెలుపే పరమావధిగా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం భారీ స్థాయిలో చేశాయి . మిర్యాలగూడ నియోజకవర్గ ఎన్నికల బరిలో 24 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ప్రధానంగా బి ఆర్ఎస్ ,కాంగ్రెస్ , సిపిఎం పార్టీ అభ్యర్థుల మధ్య ఉంటుంది. బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థి పోటీలో ఉన్న గెలుపు దిశగా ఓట్లు పడకపోవచ్చు, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఈసారి గెలిచి హాట్రిక్ సాధిస్తానని ధీమాతో ఉన్నారు. మిర్యాలగూడ లో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఉన్న బత్తుల లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడంతో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి పోటీ రసవత్తరంగా మారింది. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేయడంతో ముగ్గురు మధ్య పోటీ ప్రధానంగా మారింది. బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరఫున ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ ప్రచారం నిర్వహించగా, సిపిఎం పార్టీ తరఫున జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున స్టార్ క్యాంపెయిన్లు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకున్న సామాజిక కార్యక్రమాల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి స్వల్ప వ్యవధిలో ప్రచారం ముమ్మరంగా జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గ ఐదు మండలల పరిధిలో ఉండగా మొత్తం రెండు లక్షల 31 వేల 391 ఓటర్లు ఉన్నారు. మిర్యాలగూడ పట్టణ మండలంలో 1,40,000 పైగా ఓట్లు ఉండగా, దామరచర్ల మండలంలో 39 వేల ఓట్లు, వేములపల్లి మండలంలో 20వేల ఓట్లు, మాడుగుల పల్లి మండలంలో 15వేల ఓట్లు, అడవిదేవులపల్లి మండలంలో 14 వేల ఓట్లు ఉన్నాయి. 2018 ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు 30 వేల ఓట్ల కు పైగా మెజార్టీ సాధించారు. ఈ ఎన్నికలలో బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పోటీ చేయగా 52,000 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి 14 వేల ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికలలో ఎస్ టి లంబాడ, ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఇంతటి ఆదిత్యత లభించిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కానీ ఈసారి జరిగే




ఎన్నికలలో నియోజకవర్గస్థాయిలో ఓటర్ల తీర్పు దీనికి విరుద్ధంగా ఉంటుందని రాజకీయ నాయకులు అనుకుంటున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం లో ఎస్ టి ల ఓట్లు 40, వేలకు పైగా, ఉండగా ముస్లిం మైనార్టీలు 20వేల ఓట్ల తో పాటు అధిక సంఖ్యలో బిసి ఎస్సి ఓట్లు ఉన్నాయి. ఈసారి బి ఆర్ఎస్ ప్రభుత్వపై వ్యతిరేకంగా ఉన్న నిరుద్యోగ యువత ఓట్లు, ఎస్టి ముస్లిం మైనార్టీల ఓట్లు బీసీ ,ఎస్సీల ఓట్లు 60 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీకి లభిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం నాయకులు ప్రజాసమస్యలు పట్టని ప్రధాన పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వెయ్యరని నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసే వారిని గెలిపించుకోవాలని నియోజకవర్గ వ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేశారు. కానీ నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్ల మనోగతం అంతు పట్టడం లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఏ టీములు బీ టీముల ద్వారా డబ్బు మద్యం పంపిణీ రెండు రోజులుగా గ్రామాల్లో చేస్తున్నారు. పట్టణంలోని అపార్ట్మెంట్లు, వివిధ కాలనీలలో విందులు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటరు తీర్పు ఏ విధంగా ఉండబోతుందో వేచి చూడాలి.



## మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు: మునగాల రమణారెడ్డి

వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుని ఎవరు ఆపలేరని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మునగాల రమణారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ రాజగోపాల్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి కోసం తన ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డి కే దక్కిందన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా తో మునుగోడు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. అమలు కాని హామీలతో బిఆర్ఎస్ ప్రజల్ని మభ్యపెడుతుందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తయారు చేసినట్లు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి, మహిళా సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీబీనగర్ మండలంలో కుంభం ఎన్నికల ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 28యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవ్ పూర్ గ్రామం,భువనగిరి లోని పగిడిపల్లిలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు,కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకివివరించారు,బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకి బాధలు మాత్రమే,మిగిలాయని,వారం రోజుల్లో కెసిఆర్ ఇక ఇంటికే పరిమితం అవుతాడని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన విద్యార్థి సంఘాల జేఏసీ

మందమర్రి వార్త మిర్రర్ నవంబర్ 28 విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం విద్యార్థి సంఘాలు కలిసి కాంగ్రెస్ పార్టీకి చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ కి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని (నీళ్లు) కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు నీటి పాలు కేసీఆర్ కుటుంబం జేబులోకి వేల కోట్లు అని (నిధులు) మిగులు బడ్జెట్ తో ఆవిర్భవించిన తెలంగాణ నేడు 5 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి అని ,నియామకాలు కేసీఆర్ కుటుంబంలో తప్పిస్తే ఏ డిపార్ట్మెంట్ లోను సరిగ్గా నియామకాలు జరపలేదని మడిపడ్డారు. 10 ఏళ్ల తెలంగాణ లో ఇప్పటికే గ్రూప్ 1 , టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా గారడీ లెక్కలతో 1.60 లక్షల పోస్టులు భర్తీ చేశామని గొప్పలు చెప్తున్న కేటీఆర్ ఇదే సమాచారం పై విద్యార్థి నిరుద్యోగుల ముందు చర్చకు సిద్ధమా అంటే ఉరుకు పలుకు లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసిందని ఇప్పటికి టీఎస్పీఎస్సీ 17 సార్లు ప్రశ్న పత్రాలు లీక్ చేసి అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యల కు కారణమైందని ఈ పాపం బిఆర్ఎస్ కెసిఆర్ దే అని వారు స్పష్టం చేశారు . అంతేకాకుండా చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రజల సమస్యలను పట్టించుకోని అసమర్థుడని వారు విమర్శించారు ఈ ఎన్నికల్లో నియంత బిఆర్ఎస్ ని ఓడించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణను కాపాడే ప్రయత్నంలో అడుగు వేయాలని అందులో భాగంగానే చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విద్యార్థి నిరుద్యోగులకు వారి తల్లిదండ్రులను వారు కోరారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, కన్వీనర్ బచ్చలి ప్రవీణ్ కుమార్, సల్మాన్, రేగుంట క్రాంతి కుమార్, కో-కన్వీనర్ శేఖర్, బి. అభిరామ్ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు రామగిరి కుమారస్వామి, జిలకర సిద్ధార్థ్, జంగాపల్లి తరుణ్, మురారి, ప్రశాంత్ లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గెలుపు కోసం భారీ ర్యాలీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి అంజయ్య ఆధ్వర్యంలో

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 28యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ పార్టీ ర్యాలీ ప్రచారం నిర్వహించారు, మంగళవారం రోజున గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు నినాదాలు చేస్తూ మల్లెపువ్వు తెలుపు శేఖర్ రెడ్డి గెలుపు అంటూ ప్రచారం చేశారు,వచ్చేది ప్రజా పాలన అని ప్రజలు సంతోషంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో పైళ్ళశేఖర్ రెడ్డిని గెలిపించాలని వారన్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి,గాజుల అంజయ్య పోలేపల్లి రమేష్,పాలకూర్ల యాదయ్య,గుండు స్వామి కట్ట సురేష్ మేడి పరమేష్ సంగిశెట్టి చంద్రయ్య మండిపెల్లి వెంకటేశం,యాస యాదిరెడ్డి,పాలకూర్ల,ఎల్లయ్య,సంఘపాక బిక్షపతి,ఏనుగుల సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.



## నాకు ప్రాణహాని ఉన్నది నన్ను రక్షించండి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 28యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లీ గ్రామంలో గల నా స్వంత భూమిలోకి చొరబడి నేను గెట్టుకు నాటిన దాదాపుగా వంద కడీలను విరగొట్టిన వారిపై చర్య తీసుకోవాలని గతంలో వలిగొండ పోలీస్ స్టేషన్ల లో ఫిర్యాదు చేసినానని బాధితుడు చిల్లర మల్లయ్య తెలిపాడు పోలబోయిన నరసయ్య పోలబోయిన రవి పోలబోయిన రమేష్ పోలబోయిన శేఖర్ పోలబోయిన సత్తయ్య పోలబోయిన లింగస్వామి పోలబోయిన మల్లమ్మ వీరి నుండి నాకు ప్రాణభయం ఉన్నదని ఆయన విలపించాడు ఈ విషయంపై నాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నాను.



## మానకొండూరు అసెంబ్లీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ గెలిపించాలని ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### చేతు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28సిద్దిపేట జిల్లా మానకొండూర్ నియోజకవర్గములోని బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించటం జరిగింది.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో రూపొందిచినట్లు వివరించటం జరిగింది.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి అనురాధ మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామ ప్రజలతో మాకెంతో అనుబంధం వుందని అలాగే గ్రామ ప్రజలకు కూడా వారి మనసులో ఉండాలని ,చేతు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూచేతు గుర్తుకు ఓటేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ జనరల్ సెక్రెటరీ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతి, రామకృష్ణారెడ్డి,గంగాధర హరీష్,ఎస్సి సెల్ గ్రామశాఖ అధ్యక్షులు భువనగిరి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి,గ్రామ ప్రజలు,పార్టీ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు పక్క కల్వకుర్తి అభివృద్ధి కసిరెడ్డి తోనే సాధ్యం వగ్గు మహేష్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 28ఎల్లప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ పిలిస్తే పలికే నాయకుడిగా అహర్నిశలు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే నాయకుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ని కల్వకుర్తిలో భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వగ్గు మహేష్ కోరారు కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని కల్వకుర్తిలో కొన్ని పార్టీల అభ్యర్థులు వారి వారి వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించు కోవడానికి మాత్రమే తప్ప కల్వకుర్తి అభివృద్ధి పై పట్టించుకోకుండా పదవులు అనుభవించడానికి రాజకీయాలు చేస్తున్నారని ఆయన వాపోయారు అలాగే ప్రజల్లో జండుబాం పెట్టుకొని సింపతితో ఏడుపులు చేడుపులు చేస్తే ప్రజల్లో సింపతితో ఓట్లు రావని మీరు ఎంత నటించిన కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరని ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డి వైపు ఉన్నారని వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు



## ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

### స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

### తెలంగాణ అసెంబ్లీ -2023 ఎన్నికల ద సందర్భంగా జగిత్యాల జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు

### జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు నవంబర్ 28వ తేదీ(మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (సోమవారం ) ఉదయం 7 గంటల వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యు ఆర్ టి )స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేయనైనది.జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు.ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ గెలవాలి: రేవంత్ రెడ్డి

### కెసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకుంది

### 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్

### అర్హులైన పేదలకు ఉచిత గృహ విద్యుత్

### కెసిఆర్ దోచుకున్న పదివేల ఎకరాల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

### కాంగ్రెస్ వస్తేనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్28:రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ గెలవాలని టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం ఈసీఐఎల్ చౌరస్తాలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజలు సుఖంగా ఉన్నారని,కాంగ్రెస్ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంతో కెసిఆర్ కుటుంబం బాగుపడిందని లక్ష కోట్ల రూపాయలు,నగర శివారులలో పదివేల ఎకరాల భూములు సంపాదించారని ఆయన ఆరోపించారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను బొంద పెడితే వచ్చే నెల నుంచి నాలుగు వేల రూపాయల పింఛను, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల నిండిన అర్హులైన మహిళలకు 2500 రూపాయల మహాలక్ష్మి పథకం,500 ల రూపాయలకే గ్యాస్ సిలిండర్,రైతులకు పంట సహాయం 15 వేల రూపాయలు అందజేస్తామని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తుందన్నారు.మల్కాజ్గిరి ఎంపీగా తనను దీవించారని ఉప్పల్లో 11 వేల ఓట్ల మెజార్టీ వచ్చిందని అదేవిధంగా చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ ని రెడ్డి గెలిపించాలని కోరారు.పరమేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మార్పు రావాలి కాంగ్రెస్ను గెలిపించాలని కాంగ్రెస్ గెలిస్తే కెసిఆర్,కేటీఆర్ లను చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తామన్నారు.నగర శివారులో వాళ్లు అక్రమంగా సంపాదించిన పదివేల ఎకరాల భూమిలను స్వాధీనం చేసుకొని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.బై బై కేసీఆర్, జై జై కాంగ్రెస్, కాంగ్రెస్ రావాలి అంటూ రోడ్ షోకు విచ్చేసిన జనంతో నినాదాలు చేశారు.రేవంత్ రెడ్డి రోడ్ షో ఈసీఐఎల్ చౌరస్తా జనంతో కిక్కిరిసిపోయింది.ఇసుకేస్త రాలనంత జనం తరలి రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది .వాహనదారులు గంటలు తరబడి ఇబ్బందులకు గురయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి చేశాను మళ్లీ అవకాశం ఇవ్వండి

## జగిత్యాల టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28రాయికల్ మండలం రామాజీపేట, వద్దే లింగాపూర్,చింతలూర్, బోర్నపల్లి,కుమ్మరిపల్లి గ్రామాల్లో జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ ప్రజలను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుడు జీవన్‌రెడ్డి పూర్తిగా అసత్యప్రచారం చేస్తున్నాడని, ఆయన మాటలను నమ్మవద్దన్నారు. స్వరాష్ట్రంలో ప్రజల కళ్ళముందే అభివృద్ధి కనబడుతుందన్నారు. దళిత కుటుంబాల ఇంటిలో పుట్టిన పథకమే కళ్యాణలక్ష్మీ పథకమని, పేదింట్లో ఆడబిడ్డల పెండ్లిల్లు వారి తల్లితండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకాన్ని పథకాన్ని ప్రవేశపెట్టారని, రూ. 50వేలతో మొదలైన ఈ పథకం నేడు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, ఇబీసీలు కూడా వర్తింపచేస్తున్నామని, పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని సైతం లక్షాపదహారువేలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు లేవని, రాత్రి పూట పంటలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లే బాధ రైతులకు తప్పిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు, రైతు బంధు, సకాలంలో ఎరువులు విత్తనాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అర్హులైన బీడీ కార్మికులకు, వృద్ధులకు బిఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత పెన్షన్లను అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా ఆసరా పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లను పెంచుతామని, కేంద్రం పెంచిన సిలిండర్ ధరను తగ్గించి రూ. 400కే అందిస్తామన్నారు. కెసిఆర్ బీమా ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల కేసీఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేస్తామన్నారు. బీడీ పెన్షన్ల మాదిగానే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబ మహిళలకు నెలకు రూ.



3వేల చొప్పున జీవనభృతి , కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా పేదలకు 15 లక్షల తెలంగాణ రాకంటె ముందు తెలంగాణలోని పల్లెలు ఏ విధంగా ఉండే? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పల్లెలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా ప్రజలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, జెడ్పీటిసి సభ్యురాలు జాదవ అశ్విని, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాణి,పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్. సర్పంచులు రమాదేవి మోహన్, రవి, శ్రీనివాస్, లత రాజు, స్వప్న వెంకటేశ్వరరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు నాగరాజు,కవిత,ఉపసర్పంచులు వార్డు మెంబర్లు, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాజ్ పూర్ లో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తో తాజ్పూర్ బిఆర్ఎస్ నేతలు

యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో పైళ్ళ శేఖర్ రెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న తాజ్పూర్ బిఆర్ఎస్ నాయకులను చూసి అటుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తాజ్పూర్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ టీం తో మాట్లాడి భువనగిరి నియోజకవర్గం లో ప్రచార శైలిని భువనగిరి ప్రజల నాడి ని అడిగి తెలుసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం లో పైళ్ల శేఖర్ రెడ్డి( హైట్రిక్) విజయం సాధిస్తాడని మా ప్రచారం మెజార్టీ కోసమ అని బూడిద బిక్షమయ్యగౌడ్కు తెలిపారు ర్యాకల శ్రీనివాస్



## అందుబాటులో ఉంటా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా బండారి లక్ష్మారెడ్డి

## ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ

### ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా

### కేసీఆర్ ప్రభుత్వంపై పూర్తీ విశ్వాసంతో ఆశీర్వదిస్తారని ధీమా

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్28:ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి,చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా 6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు.ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు.ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్,కాప్రా,మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్,నాచారం,హబ్సిగూడ,ఉప్పల్ వరకు సాగింది.ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది.ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయమైంది.జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు.బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు.అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ,కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు.టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్,బొంతు శ్రీదేవి యాదవ్,శాంతి సాయి జెన్ శేఖర్,పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పావని,గొల్లూరి అంజయ్య పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,పాల్గొన్నారు.



## ఆత్మగౌరవ నినాదం మీ ఆడబిడ్డ భోగ శ్రావణి పోరాటం

### అహంకారం, అత్యాశ ఒకవైపు మీ ఆడబిడ్డ ఆత్మగౌరవంతో ఒకవైపు

### జగిత్యాల నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రెస్ మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28జనవరి 20న మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామాఇద్దరూ సీనియర్ల ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలకు పరిమితం.జగిత్యాల కు చేసిందేమీ లేదు..బీఅర్ఎస్ చెపుతున్న పట్టణానికి ప్రాంతానికి వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ..?రైతుల వడ్ల కటింగ్ లో అభివృద్ధి కనిపించిందా..? బీసీ ఆడ బిడ్డ రాజీనామా చేసి బయటకు వస్తే ఓసీ బిడ్డకు అప్పగించారు..అర్బన్ ఎంపిపీ, రూరల్ ఏంపిపి పదవులు కూడా రూల్స్ కు విరుద్ధంగా అప్పగించారు...జీవన్ రెడ్డి అత్యాశ పరుడు..అతడు చెపుతున్న న్యాక్ సెంటర్, జేఎన్టీయూ ల్లో రవాణా సౌకర్యాలు లేక స్టూడెంట్స్ ఇబ్బందులు పడుతున్నారు.. ఇంకా రెండున్నర ఏళ్ల పదవి ఉన్నా మరో కార్యకర్త, మహిళ లకు అవకాశం ఎందుకు ఇవ్వలేదనేది చెప్పాలి..ఎంత మంది బీసీ బిడ్డ కు అవకాశం ఇచ్చారో చెప్పాలి..బీసీ లకు అవకాశం ఇవ్వాలని ఉంటే మీ మనవరాలి వయస్సు ఉన్న నాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి... మీకు ఇంకా పదవి కాలం ఉంది..ఒక్కో గ్రామానికి మూడు నాలుగు కిలమీటర్ల నడక దారే దిక్కు..చదివిన ఉద్యోగాలు రావని చదువు బంద్ చేసి యువత తాగుడుకు బానిస అవుతోంది..జగిత్యాల అభివృద్ధి నేను చైర్మన్ గా ఉన్నపుడు చేసిందే..రైతు బంధు భూమి ఉన్న రైతులకు వస్తది... బిజేపి సర్కార్ పంట పండించే రైతులకు న్యాయం చేస్తాంబీడీ పీఏఫ్ బ్రాంచ్ ఆఫీస్ జగిత్యాల లో ఏర్పాటు చేస్తాంగల్ఫ్ సోదరుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తాం.. జగిత్యాల లోనూ సెల్ ఏర్పాటు చేస్తాంచల్ గల్ మ్యాంగో మార్కెట్ దళారులకే లబ్ది చేకూరేలా వుంది.. క్లస్టర్ ఏర్పాటు చేసి రైతులకు లబ్ది చేస్తాయావర్ రోడ్డు వెడల్పు కు మాట ఇస్తున్నా.. గెలిచాక మొదటగా నా ఇల్లే కూల్చేస్తా..రోళ్ళ వాగు పూర్తి చేస్తా.. స్కూల్స్ మరమ్మత్తులు, మధ్య తరగతి, హెల్త్ క్యాంప్ లు, మహిళ రైతు కార్పొరేషన్ ఏర్పాటు కు మాటిస్తున్నఆడబిడ్డ జీవితం నా ఒక్కనిది కాదు.. ప్రతి ఇల్లు నాదేమీ ఆడబిడ్డ మీ ఇంటి ముందు ఉండి ఓటడుగుతున్న గెలిపించండి...నా పుట్టిల్లు సల్లగా చూసుకుంటా... మన కుటుంబ భవిష్యత్తు కోసం కొట్లడుతా..మీ ఇంటి ముందు ఉండి మీ ఇంటిలోకి వచ్చి ఓడి పట్టుకొని ఓట్లను ఓడిబియంగా అడుగుతుంది బిడ్డను సాదుకుంటారా చంపుకుంటారా మీ చేతిలోనే ఉంది నిర్ణయం మీది అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి రైతు సమితి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి పట్టణ అధ్యక్షుడు విరబత్తిని అనిల్ కుమార్ సారంగాపూర్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు జగిత్యాల్ అర్బన్ మండల అధ్యక్షులు రామిరెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల్ల గంగారం మ్యాదరి అశోక్ జనసేన పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.లి



## రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం ఓటర్ల కాలు మొక్కిన మహమ్మదాబాద్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి

### ప్రజా సంక్షేమం కోసం పనిచేసే అభ్యర్థిని గెలిపించాలి: గ్రామ శాఖ అధ్యక్షుడునల్లబోతు సురేష్ యాదవ్

వార్తా మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం మహమ్మదాబాద్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్ల కాలు మొక్కుతూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేసే రాజగోపాల్ రెడ్డిని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదవుల కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే రాజన్నను గెలిపిస్తే మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని పేర్కొన్నారు. 30వ తేదీ హస్తం గుర్తుపై ఓటు వేసి రాజగోపాల్‌డ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాల్గొన్నారు.



## యాదవ సంఘం నాయకులతో సమావేశం తెలంగాణ రాష్ట్ర షీప్స్%డ%గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ దూదిమెట్ల బాలరాజు

నకిరేకల్ వార్త మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గంకేతేపల్లి మండల%శీ%బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలిపించాలని నిర్వహించిన కేతేపల్లి పట్టణంలోని యాదవ సంఘం నాయకులతో సమావేశంలోముఖ్యఅతిథిగా హాజరై చిరుమర్తి లింగయ్యుఅత్యదిక మెజారిటీ తో గెలిపించి హట్రిక్ సీయం గా కేసీఆర్ చేసుకందామనితెలంగాణ రాష్ట్ర షీప్స్%డ%గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ యాదవ్ సోదరులకు పిలుపునిచ్చారు



## బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట చేవెళ్ల: మున్సిపల్ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి: నవంబర్ 28: ( వార్త మిర్రర్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట చేవెళ్ల నియోజకవర్గం అని శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ కుమార్ అన్నారు. మంగళవారం చైర్మన్ పట్టణ పరిధిలోని 15 వార్డులలో గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సమస్యలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. చేవెళ్ల నియెజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ కు అండగా నిలువాలని కోరారు. గత పది సంవత్సరాలుగా చేవెళ్ల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యాదయ్య కృషి చేశారని మరోమారు ప్రజలు అవకాశం ఇచ్చి ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరంతరం చేవెళ్ల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య ను ప్రజలు నిండుమనస్సుతో ఆశీర్వదించాలన్నారు. సీఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారని చెప్పారు. ఎన్నికలప్పుడే ఓట్ల కోసం ప్రతిపాక్ష పార్టీల నాయకులు వస్తున్నారని, వారికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఓటర్లలందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల, మున్సిపల్ నాయకులు గులుగుడు గులుగుడే, కారు గుర్తుకు ఓటు గుద్దుడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ రాధా బాలకృష్ణ, మునిసిపల్ పార్టీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ రఘునందన్ రెడ్డి ఉన్నారు.



## మహేశ్వరంలో బీజేపీ జెండా ఎగరటం

### బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను పొలిమెర దాటించాలి

### ఓటర్లు అప్రమత్తం కాకుంటే ఎంఐఎం చేతికి మహేశ్వరం.

### మీ బిడ్డగా ఆదరించండి: అందెల శ్రీరాములు యాదవ్

### బీజేవైఎం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీలు

వార్త మిర్రర్ మహేశ్వరం నవంబర్ 28 : మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ అధికారంలోకి రావటం పక్కా అన్నారు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి. ఇవాళ మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో జరిగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలన్న లక్ష్యంతో పార్టీ అధినాయకత్వం సీఎం అభ్యర్థిని బీసీగా ప్రకటించిందని గుర్తుచేశారు. మహేశ్వరంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండే శ్రీరాములు యాదవ్ ను గెలిపించుకుని భారీ మేజార్టీ ఇవ్వాలని కోరారు బీఎన్ఆర్.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఇన్నాళ్లు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో మహేశ్వరం నియోజకవర్గం పూర్తి దోపిడికి గురైందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి సబితకు మద్దతు పలికిన ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీపై నిప్పులు చెరిగారు. దమ్ముంటే మహేశ్వరం గడ్డ మీదకు వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అప్రమత్తం కాకుంటే డబుల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ స్థలాలను ఎంఐఎం వర్గానికి దోచిపెట్టినట్లే... భవిష్యత్ లో ఎంఐఎం గుండాల అరాచాకాలకు మన ప్రజలు బలికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మహేశ్వరం పట్టణంతోపాటు కందుకూరు, తుక్కుగూడ, జల్ పల్లి, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లల్లో యువకులు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. యువకుల ప్రచారంతో కమలజెండాలు రెపరెపలాడాయి.ఈనెల 30న జరిగే పోలింగ్ లో ప్రజలు.. 1వ నంబర్ గుర్తు, అందెల శ్రీరాములు యాదవ్, ఫోటో ఉన్న బటన్ పై నొక్కితే దారుసలాంలో ఉన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, గులాబోడి గూబ గుయ్యూమనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పాపయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, జీఎస్ సుదర్శన్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు యాదీష్, ఎంపీపీ మంద జ్యోతి పాండు, మండల అధ్యక్షులు మాధవాచారి, అశోక్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్ కుమార్, లింగం యాదవ్, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ సహా బీజేపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని మోర్చాల పాల్గొన్నారు.



## పట్నంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం చివరిరోజు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మద్దతుగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో, కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున 2000 బైకులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా దండం రామిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్ర ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో మున్సిపాలిటీ కి చెందిన కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ యాదగిరి, గుండెల్లి మధుకర్ ఆధ్వర్యంలో తార్నాకలో భారీ బైక్ ర్యాలీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28.. ఎన్నికల ప్రచారం చివరి రోజులు భాగంగా పార్టీ పిలుపుమేరకు తార్నాక డివిజన్ నాయకులు గుండెల్లి మధుకర్ వార్డ్ మెంబర్ యాదగిరి ఆధ్వర్యంలో అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు కృషి చేశారని పేర్కొన్నారు. పద్మారావు గౌడ్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు హామీలను అమలు చేస్తా: ఉప్పల అభ్యర్థి

### ఎన్నికల సిత్రాలు చిత్ర విచిత్రాలు

### గెలుపు కోసం అభ్యర్థుల నానా పాట్లు

### భరోసా కోసం దైవసాక్షిగా బాండ్ పేపర్లు

మిర్రర్,నవంబర్28:కాంగ్రెస్ ఆరు హామీలను అమలు చేస్తానని ఉప్పల్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి దైవ సాక్షిగా బాండు రాసి ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను నియోజకవర్గంలో తప్పకుండా అమలు చేస్తానని అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ భరత్ నగర్ లోని శ్రీరామ దేవాలయంలో దైవం సాక్షిగా మంగళవారం 20 రూపాయల బాండ్ పేపర్ పై లిఖితపూర్వక హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితమవుతాను,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా తెలంగాణ ఆత్మగౌరాన్ని కాపాడుతూ నిజాయితీగా నా బాధ్యతలు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.అవినీతికి ఏమాత్రం తావు లేకుండా పారదర్శకంగా పనిచేస్తూ రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.నియోజకవర్గం ప్రజలకు ప్రమాణం చేస్తున్నానని అఫిడవిట్లో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ రూపొందించిన 6 గ్యారంటలీ పథకాలే విజయాన్ని చేకూరుస్తాయి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్

చింతపల్లి. వార్త మిర్రర్ నవంబర్ 28 దేవరకొండ కిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ లు అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని కురుమేడ్, విరాట్ నగర్ కాలనీ, సమైక్య నగర్ కాలనీల లో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ రచివరి రోజు ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని ఇంటింటా మంగళవారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, తెలంగాణను దోచుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజు ఆసన్నమైందన్నారు.రేపు 30న జరిగే ఓటింగ్ తో టిఆర్ఎస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన అందించే వ్యక్తులకే ఓటు అందించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ 25 నుండి 30 వేల మెజార్టీ కి పైగా గెలుపొందడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌని జంగయ్య గౌడ్, కురుమేటి బజార్, ఉప్పు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, ఉప్పు శేఖర్, ఉప సర్పంచ్ జంగయ్య, రాములు, కురుమేటి రామకృష్ణజంగయ్య,వెంకటేష్,అనంతుల రామకృష్ణ గౌడ్,గజ్జ నాగరాజు,గౌని రాకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు పేరుపేరునా పాదాభివందనాలు

### బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 28నేడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కల్వకుర్తి నియోజకవర్గం లో ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన మా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు పేరుపేరునా పాదాభివందనాలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాత్రి పగలు నా గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు విస్తృతంగా పనిచేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తును గెలిపించాలని పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి తెగించి పనిచేయడం జరిగిందని అన్నారు. రైతులు ప్రజలు అన్ని వర్గాల వారు ప్రేమతో ఆదరించడం జరిగిందన్నారు. అన్ని స్థాయిలలో ప్రచారం విజయవంతం చేశారు అన్నారు. తెలంగాణలో 100 స్థానాలు గెలవడం ఖాయ%శీ% ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలలో 14 ఎమ్మెల్యేలు గెలవడం ఖాయం. తేదీ 5- 12-2023 నా కేసీఆర్ ప్రమాణస్వీకారం శ్రీకారం చేయటం ఖాయమన్నారు. ఎన్నికల ప్రణాళికలను అమలు చేయడం ఖాయమన్నారు కావున అందరూ 30 తారీఖున బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలను కోరారు



## విశ్వశాంతి హై స్కూల్ లో మాక్ ఎలక్షన్స్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం రోజు మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు.ఈ ఎలక్షన్లో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు వాళ్ల ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలపై పూర్తి అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఈ ఓటింగ్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మచ్చ గంగాధర్, ప్రధానోపాధ్యాయురాలు లలితా,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, హరీష్, శ్రీకాంత్, గంగారెడ్డి, ఉపాధ్యాయినీలు సంజన, నేహా ,రస్మిత విద్యార్థినీ పాల్గొన్నారు.

# మహేశ్వరంలో బీజేపీ జెండా ఎగరటం ఖాయయ

### బొక్క నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు

### బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను పొలిమెర దాటించాలి.

### గతంలో ఓడిపోయినా... మీ సేవకుడిగా పని చేశా.

### ఓటర్లు అప్రమత్తం కాకుంటే ఎంఐఎం చేతికి మహేశ్వరం

### మీ బిడ్డగా ఆదరించండి: అందెల శ్రీరాములు యాదవ్.

### బీజేవైఎం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీలు



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా.ప్రతినిధి )... మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ అధికారంలోకి రావటం పక్కా అన్నారు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి. ఇవాళ మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో జరిగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలన్న లక్ష్యంతో పార్టీ అధినాయకత్వం సీఎం అభ్యర్థిని బీసీగా ప్రకటించిందని గుర్తుచేశారు. మహేశ్వరంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండే శ్రీరాములు యాదవ్ ను గెలిపించుకుని భారీ మేజార్టీ ఇవ్వాలని కోరారు బీఎన్ఆర్.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఇన్నాళ్లు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో మహేశ్వరం నియోజకవర్గం పూర్తి దోపిడికి గురైందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి సబితకు మద్దతు పలికిన ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీపై నిప్పులు చెరిగారు. దమ్ముంటే మహేశ్వరం గడ్డ మీదకు వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అప్రమత్తం కాకుంటే డబుల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ స్థలాలను ఎంఐఎం వర్గానికి దోచిపెట్టినట్లే... భవిష్యత్ లో ఎంఐఎం గుండాల అరాచాకాలకు మన ప్రజలు బలికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మహేశ్వరం పట్టణంతోపాటు కందుకూరు, తుక్కుగూడ, జల్ పల్లి, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లల్లో యువకులు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. యువకుల ప్రచారంతో కమలజెండాలు రెపరెపలాడాయి.ఈనెల 30న జరిగే పోలింగ్ లో ప్రజలు.. 1వ నంబర్ గుర్తు, అందెల శ్రీరాములు యాదవ్, ఫోటో ఉన్న బటన్ పై నొక్కితే దారుసలాంలో ఉన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, గులాబోడి గూబ గుయ్యూమనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పాపయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, జీఎస్ సుదర్శన్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు యాదీష్, ఎంపీపీ మంద జ్యోతి పాండు, మండల అధ్యక్షులు మాధవాచారి, అశోక్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్ కుమార్, లింగం యాదవ్, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ సహా బీజేపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ నినాదం మీ ఆడబిడ్డ భోగ శ్రావణి

### పోరాటంఅహంకారం ఒకవైపు అత్యాశ ఒకవైపు మీ ఆడబిడ్డ ఆత్మగౌరవంతో ఒకవైపు



వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: నవంబర్ 28:జగిత్యాల నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బోగ శ్రావణి ప్రెస్ మీట్ లో పత్రికా ముఖంగా మాట్లాడుతూ జనవరి 20న మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసి ఇద్దరూ సీనియర్ల ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలకు పరిమితంజగిత్యాల కు చేసిందేమీ లేదుబీఆర్ఎస్ చెపుతున్న పట్టణానికి ప్రాంతానికి వేల కోట్ల అభివృద్ధి ఎక్కడరైతుల వద్ద కటింగ్ లో అభివృద్ధి కనిపించిందా అని అన్నారు బీసీ ఆడ బిడ్డ రాజీనామా చేసి బయటకు వస్తే ఓసీ బిడ్డకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారుఅర్బన్ ఎంపిపీ రూరల్ ఏంపిపి పదవులు కూడా రూల్స్ కు విరుద్ధంగా అప్పగించారుజీవన్ రెడ్డి అత్యాశ పరుడుజీవన్ రెడ్డి చెపుతున్న న్యాక్ సెంటర్ జేఎన్టీయూ ల్లో రవాణా సౌకర్యాలు లేక స్టూడెంట్స్ ఇబ్బందులు పడుతున్నారుఇంకా రెండున్నర ఏళ్ల పదవి ఉన్నా మరో కార్యకర్త మహిళ లకు అవకాశం ఎందుకు ఇవ్వలేదనేది ఎంత మంది బీసీ బిడ్డ కు అవకాశం ఇచ్చారో చెప్పాలని బీసీ లకు అవకాశం ఇవ్వాలని ఉంటే మీ మనవరాలి వయస్సు ఉన్న నాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి మీకు ఇంకా పదవి కాలం ఉందిఒక్కో గ్రామానికి మూడు నాలుగు కిలమీటర్ల నడక దారే దిక్కుచదివిన ఉద్యోగాలు రావని చదువు బంద్ చేసి యువత తాగుడుకు బానిస అవుతోందిజగిత్యాల అభివృద్ధి నేను చైర్మన్ గా ఉన్నపుడు చేసిందేరైతు బంధు భూమి ఉన్న రైతులకు వస్తది బిజెపి సర్కార్ పంట పండించే రైతులకు న్యాయం బీడీ పీఏఫ్ బ్రాంచ్ ఆఫీస్ జగిత్యాల లో ఏర్పాటు చేస్తామని గల్ఫ్ సోదరుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తాం జగిత్యాల లోనూ సెల్ ఏర్పాటు చేస్తాంచల్ గల్ మ్యాంగో మార్కెట్ దళారులకే లబ్ది చేకూరేలా వుంది క్లస్టర్ ఏర్పాటు చేసి రైతులకు లబ్ది చేస్తాయావర్ రోడ్డు వెడల్పు కు మాట ఇస్తున్నా గెలిచాక మొదటగా నా ఇల్లే కూల్చేస్తారోళ్ళ వాగు పూర్తి చేస్తాస్కూల్స్ మరమ్మత్తులు మధ్య తరగతి, హెల్త్ క్యాంప్ లు, మహిళ రైతు కార్పొరేషన్ ఏర్పాటు కు మాటిస్తున్నఆడబిడ్డ జీవితం నా ఒక్కనిది కాదు ప్రతి ఇల్లు నాదేమీ ఆడబిడ్డ మీ ఇంటి ముందు ఉండి ఓటడుగుతున్న గెలిపించండినా పుట్టిల్లు సళ్లగా చూసుకుంటా మన కుటుంబ భవిష్యత్తు కోసం కొట్లడుతా మీ ఇంటి ముందు ఉండి మీ ఇంటిలోకి వచ్చి ఓడి పట్టుకొని ఓట్లను ఓడిబియంగా అడుగుతుంది బిడ్డను సాదుకుంటారా చంపుకుంటారా మీ చేతిలోనే ఉంది నిర్ణయం మీది అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి రైతు సమితి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్ కుమార్ సారంగాపూర్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు జగిత్యాల్ అర్బన్ మండల అధ్యక్షులు రామిరెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల్ల గంగారం మ్యాదరి అశోక్ జనసేన పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, నవంబర్ 27:- ( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఈ నెల 30న పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ అనుబంధ జాబితా కలుపుకుని సుమారు 2,31,391 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో పురుషులు 1,13, 912మంది, మహిళలు 1,17,455 మంది, ట్రాన్స్ జెండర్ 25, సర్వీస్ ఓటర్స్ 31 మంది ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణకు 30 మంది సెక్టరియల్ ఆఫీసర్స్, 30 మంది రూట్ ఆఫీసర్స్, 1,841 పోలింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామన్నారు. సుమారు178 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. నియోజవర్గంలోని సుమారు 1,250 మంది దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేందుకు ఆటో రిక్షాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. వారిని పోలింగ్ కేంద్రంలోనికి వీల్ చైర్స్ లో తీసుకెళ్లేందుకు వాలంటీర్లు నియమించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పోల్ చిట్టీల కోసం హెల్ప్ డెస్క్, ప్రాథమిక చికిత్స కోసం వైద్య సహాయ టీమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రంలో ఈ నెల 29న సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధికారులు, సిబ్బంది పనులు ప్రారంభిస్తారని, 29న 56 బస్సుల్లో సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తారన్నారు.డబ్బు, మద్యం పంపిణీ సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటాం..... డిఎస్పీ వెంకటగిరిమిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పార్టీల నాయకులు, అభ్యర్థులు డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారని సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక డిఎస్పీ పి. వెంకటగిరి తెలిపారు. తనకు గాని సీఐ, ఎస్ఐలు, 100 కు సమాచారం అందిస్తే వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మిర్యాలగూడలో సెక్షన్ 144 పోలింగ్ రోజున అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 200మీటర్ ల్ వరకు ఎవరిని అనుమతించమని వారన్నారు. అధికారులు, పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారని పోలింగ్ ఏజంట్లు తెల్లవారుజామున 4 గంటల లోపు చేరుకోవాలని కోరారు. 600 మంది పోలీసులు, సిఐఎస్ఎఫ్ బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.



## మిర్యాలగూడ నియోజవర్గ అభివృద్ధికి కృషి చేశా, చేస్తా

### సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 28:-( వార్త మిర్రర్) ఐదుగురు సీఎంల హయాంలో ఎమ్మెల్యేనని తనకు రాజకీయ అనుభవంతో అభివృద్ధి పనులు చేశానని, ఈసారి ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం, కిష్టాపురం పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994, 2004, 2009లో ఎమ్మెల్యేగా పని చేశానని ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలలో ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్టు తెలిపారు తన హయాంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి, మినీ రవీంద్ర భారతి, సుందరయ్య పార్కు, బోటింగ్ పార్క్, ఈఎస్ఐ ఆస్పత్రి, అదునాతన గ్రంథాలయం, ఆలగడప, భీమారం బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు దామరచర్ల మండలంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. తనహయములో అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించానని గుర్తు చేశారు తనను గెలిపిస్తే అసెంబ్లీలో ముందు సీట్లో కూర్చొని ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. ప్రభుత్వంపై కొట్లాడి నియోజవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. అన్ని రంగాల్లో తనకు పూర్తి అవగాహన ఉందని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులతో సత్సంబంధాలున్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అసెంబ్లీ వేదికగా పోరాడే అవకాశం కల్పించాలని కోరారు. గెలిపిస్తే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని నిలబెడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు రవినాయక్ డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల వరలక్ష్మ పాల్గొన్నారు

# సికింద్రాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించండి

### చివరి రోజు సీతాఫల్మండిలో జోరుగా అదం సంతోష్ కుమార్ పాదయాత్ర

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28.. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం ముగింపు లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని చిలకగూడా, సీతాఫల్ మండి, వారసిగూడా,కౌసర్ మసీదు, అంబర్ నగర్, సంజీవ్ పురం, అశోక్ నగర్, ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి డబ్బులు పంపిణీ చేసి గెలిచేందుకు ఓటర్స్ ను ఆర్థిక, మరియు మద్యం తో ప్రలోభాలకు గురి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ లు పేదల యొక్క అభివృద్ధి కి సోపనలు అన్నారు.సికింద్రాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి లేకుండా కుటుంభ పాలనలో నిర్వీర్యం చేసి కనీసం స్థానిక కార్పోరేటటర్ల కు హక్కులు కూడా లేకుండా చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓటు వేయాలని అడగడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి వేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుడైన తనకు ఓటు ఇవ్వాలని కోరారు.



# సొంత ఊరును అభివృద్ధి చేయని ఎమ్మెల్యే మనకెందుకు

## ప్రజల నుంచి ఓట్లు వేయించుకోవడమే వారికి తెలుసు

## ఒక్కసారి అవకాశం ఇస్తే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా



వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి: నవంబర్ 28 :జగిత్యాల నియోజకవర్గం లోని అంతర్గం గ్రామం నుండి ఎంతోమంది నాయకులు శాసనసభ్యులుగా పనిచేశారని, ప్రస్తుతం ఎమ్మెల్యే సొంత గ్రామం అయుండి కూడా ఈ గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామాన్ని ఆయన చేసిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని జగిత్యాల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి అన్నారు మంగళవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజలు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నప్పటినుండి ఎంతో మంది నాయకులు శాసనసభలో అడుగుపెట్టారని అన్నారు కానీ ఈ గ్రామాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే సైతం ఈ ఊరి మనిషేనని, కానీ ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారన్నారు ఇప్పటికీ గ్రామంలో విద్యుత్ దీపాలు సక్రమంగా లేవని ఇంటింటికి నల్ల నీరు రావడంలేదని, రోడ్లు కూడా సరిగా నిర్మాణం చేయలేదని విమర్శించారు గ్రామంలో 200కు పైగా దళితులు ఉంటే కేవలం వారికి నచ్చిన వారికి మాత్రమే అందులో కూడా ఇద్దరు, ముగ్గురికి మాత్రమే దళిత బంధు ఇప్పించుకున్నారని అన్నారు ఒకానప్పుడు అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారని గుర్తు చేశారు. కేవలం మాటల్లో మాత్రమే దత్తత తీసుకొని చేతల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు ఇక్కడ సొంత గ్రామాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న రెండు మునిసిపాలిటీలు 99 గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారో ఇక ప్రజలే గమనించాలన్నారు ఎక్కడైనా గాని తమ సొంత గ్రామాన్ని అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేస్తారని ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే సొంత గ్రామాన్ని సైతం పట్టించుకోలేదు అన్నారు అసలు ఇప్పటివరకు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు సైతం చేయలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని అన్నారు. ఎంతోమంది పేదలు ఇళ్లు సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి ప్రజల ఇబ్బందులను పట్టించుకోని ఈ ఎమ్మెల్యే మనకెందుకని అన్నారు గతంలో ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేతో తాను కొట్లాడానని, తను చెప్పిన తర్వాత ఈ గ్రామానికి నామమాత్రంగా అక్కడక్కడ సున్నాలు వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు కనీసం సొంత గ్రామంనైన అభివృద్ధి చేసుకొని తమ పరువు నిలబెట్టుకోవాలని స్థానిక ఎమ్మెల్యేకు తాను సూచించినట్లు గుర్తు చేశారు ఐదు సంవత్సరాలు అనధికార ఎమ్మెల్యేగా మరో ఐదు సంవత్సరాలు అధికార ఎమ్మెల్యేగా పదేళ్లు పనిచేసినప్పటికీ ఇక్కడ అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు అదే విధంగా దళిత బంధు బీసీ బందు పేరు చెప్పి ఈ గ్రామ ప్రజలను నిండా మోసం చేస్తున్నారని అన్నారు. కేవలం వారికి అనుకూలంగా ఉన్న కొంతమందికి మాత్రమే ఆ పథకాలను ఇప్పించుకుంటున్నారని విమర్శించారు గ్రామంలో ఒకరిద్దరికి మినహాయించి ప్రభుత్వ పథకాలు ఎవరికి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. సొంత గ్రామాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే మిగతా గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రజలు ఒకసారి ఆలోచించాలని అన్నారు. గతంలో కల్వకుంట్ల కవిత ఎంపీగా పోటీ చేసే సమయంలో ఈ గ్రామం నుండి ఒక మహిళ సైతం ఆమెకు వ్యతిరేకంగా నామినేషన్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. ఇంత వ్యతిరేకత ఉన్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. తాను ఇక్కడికి వస్తున్న విషయం తెలుసుకొని ఇక్కడి ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని అన్నారు. అలాంటి బెదిరింపులకు తాము ఎన్నడూ భయపడేది లేదని స్పష్టం చేశారు. కాగా ఓటు వేసిన తర్వాత ప్రతిసారి ప్రజలే మోసపోతున్నారని, ఈ విషయం గుర్తుంచుకొని ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కువ శాతం మహిళ ఓట్లే ఉన్నాయని, ఎన్నికల్లో ఇప్పటి వరకు కనీసం ఒక మహిళ సైతం ఇక్కడి నుండి పోటీ చేయలేదని అందుకే తాను బీజేపీ మహిళా అభ్యర్థిగా ప్రస్తుతం బరిలో ఉన్నానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇయ్యాలని అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని రాష్ట్రంలోనే ఈ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి రైతు సమితి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి మండల అధ్యక్షులు సలువాల తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు ఈట్నేని రమేష్ భుత్ అధ్యక్షులు ముమ్మాడి శ్రీను పరమేశ్వర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పల్లపు అంజి బీజేపీ సీనియర్ నాయకులు సిపెల్లి శ్రీనివాస్ లింగంపేట శ్రీనివాస్అంకరి సుధాకర్, వెంకట్ రాజాం సత్యం గణేష్ యువకులు పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## కుర్మేడు గ్రామంలో చివరి రోజు కె.వి.ఆర్ ముమ్మర ప్రచారం

## రమావత్ రవీంద్రకుమార్ విజయం ఖాయం

చింతపల్లి. వార్తమిర్రర్ నవంబర్ 28తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలే బీ ఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కుర్మేడ్, విరాట్ నగర్, సమైక్య సగర్ కాలనీలో ఉధృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని రామావత్ రవీంద్ర కుమార్ కు ఓటు అందించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపడితేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి దోబూచులాటలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయని వారు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయి అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు బీ ఆర్ ఎస్ కారుగుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్,కణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, మండల బీసీ సెల్ నాయకులు అండేకార్ అశోక్, నాదిరి రమేష్, కుంభం శ్రీశైలం గౌడ్, నాదిరి శ్రీశైలం, పొగాకు సోమప్ప, మల్లయ్య, ఎస్.కె చాంద్ పాషా, అనంతల వెంకటయ్య గౌడ్, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కిష్టంపేటలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున గడపగడపకు వెల్లి ప్రచారం చేశారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరించారు అనంతరం గ్రామంలో భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించారు.



## మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు ఖాయం: చెరుకు సాంబ ముదిరాజ్

వార్త మిర్రర్, మల్కాజిగిరి:మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా మౌలాలి కమాన్ నుండి మిర్జాల్ గూడ వరకు భారీ ర్యాలీతో పాదయాత్ర చేశారు.మల్కాజిగిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజు ముదిరాజ్ సఫిల్ గూడ చౌరస్తాలో మరి రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి భారీ మేజారటితో గెలిచి మల్కాజిగిరి ప్రజలకు సేవ చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో దండు ప్రసాద్ ముదిరాజ్,బిక్షపతి ముదిరాజ్,ఆంజనేయులు ముదిరాజ్,సురేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కోసం

## ఇంటింటి ప్రచారం చేస్తున్న. సర్పంచ్ తెలజిరి శ్రీశైలం

యాదగిరి గుట్ట నవంబర్ 28:వార్త మిర్రర్ .. యాదగిరి గుట్ట మండలం రాళ్లజనగాం గ్రామంలో ఇంటింటి ప్రచారం లో ఓటర్లకు పథకాలు వివరిస్తూ న్నా తెలజిరి శ్రీశైలం ఆలేరు నియోజకవర్గం పూర్తి అభివృద్ధి జరగాలి అంటే మూడవ సారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత ను అత్యధిక మెజారిటీ తొ గెలిపించి అసెంబ్లీ కి పంపి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేస్తే రుణమాఫీ రైతుబంధు రైతు భీమా 24గంటల విద్యుత్ ఆసరా పింఛన్ లు కొనసాగుతాయాన్ని ఓటర్లకు వివరించారు ఇంటింటి ప్రచారం లొ బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మల సుధాకర్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు పాండురజు కమలాకర్ జుపెలి నగేష్ పాండురజు నర్సింహా తుమ్మల సురేష్ వార్డు సభ్యులు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు



## నేడు ఎన్నికల ప్రచారం ముగింపు

## ప్రచారంలో జోరు పెంచిన బి.ఆర్.ఎస్

### దళారుల రాజ్యం రావద్దంటే కారు గుర్తునే గెలిపించండి

### ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు హారతులు పట్టిన మహిళలు

### ఆమనగల్లు లో బి ఆర్ ఎస్ భారీ బైకు ర్యాలీ

### 30 తారీఖున ఏలుకు ఇంకు మూడు తారీఖున రాష్ట్రమంతా పింకు

### మరో మారు నన్ను గెలిపిస్తే కల్వకుర్తి

### నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతా

### బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 28దళారుల రాజ్యం రావద్దంటే బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వెయ్యమన్నారు. కడ్తాల్ మండల కేంద్రం బి ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్వాస్ పల్లి లో ఉన్నా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినటువంటి తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు మిషన్ భగీరథ ఇంటింటికి మంచినీరు అందించడం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా దళిత బంధు మైనారిటీ బందు క్రిస్టియన్ బంధు వృద్ధుల పెన్షన్ దివ్యాంగుల పెన్షన్ దేశానికి ఆదర్శమని ఆయన మరోమారు గుర్తు చేశారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందన్నారు. బిజెపి పార్టీ కులాలకు మతాలకు మద్దతు దండుకోవాలని చూస్తున్నాడు. అనంతరం ఆమనగల్లు లో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి. వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మరో మారు ఆశీర్వదించి ఎమ్మెల్యే గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలనే మొదటి స్థానంలో ఉంచుతానని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. అనంతరం వితాయిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సభలో రాష్ట్ర కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఓటర్లకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను దీవించి ఆశీర్వదించి టిఆర్ఎస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను నిలబెట్టానని కావున నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమానంగా ఇవ్వాలని ఆయన ఓటర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## 20 సంవత్సరాలుగా పోరాటం చేసిన పేద ప్రజల కోసం .భీమ్ భరత్ ను గెలిపించండి: జ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: నవంబర్ 28: (వార్త మిర్రర్ న్యూస్): పేద ప్రజల కోసం 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న భీమ్ భరత్ ను గెలిపించాలని ఆయన సతీమణి జ్యోతి అన్నారు. మంగళవారం ఆమె మండల మరియు మున్సిపల్ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం జ్యోతి భరత్ మాట్లాడుతూ పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన నేతగా భీమ్ భరత్ ను గెలిపించండి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులు, ఇండ్లు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, ఇలా చెప్పుకుంటూ పోతే చాల సమస్యలు ఉన్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకునే పాపనా పోలేదన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమైతుందన్నారు. పేద ప్రజల సమస్యల కోసం 20 సంవత్సరాల నుండి భరత్ ఎన్నో పోరాటలు చేశారని ఈ ప్రాంతం యొక్క సమష్యలు అన్ని ఆయనకు తెలుసు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే అన్ని సమష్యలను పరిష్కారం చేస్తామని భరోస ఇచ్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య 10 సంవత్సరాలనుండి అధికారంలోఉండి ఏమి అభివృద్ధి చేయలేదు కానీ ఆయన కుటుంబాన్ని, ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధి చేసుకున్నాడు. వేల కోట్లు రూపాయలుస ంపాదించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పొడుభూములకు లావణ భూములకు పట్టాలు ఇస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజల మీద కాలే యాదయ్య కు చిత్త శుద్ధి లేదని, ప్రజలకోసం ఏనాడూపనిచేయలేదు. మన పిల్లల భవిష్యత్తు మన భవిష్యత్తుబాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైతుందని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భీమ్ భరత్ ను గెలిపించండి. చేవెళ్ల నియోజక వర్గాని అభివృద్ధిపథంలో ముందు వరుసలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనికోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి,రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువవికాసం చేయూత పథకాలతో పాటు నిరుపేద కుటుంబాల ఆడపిల్ల పెళ్లి కానుకగా ఒక లక్షరూపాయలు, తులం బంగారం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఆరు గ్యారెంటీలు గ్యారెంటీగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ రాములు, నాయకులు వై ప్రకాష్, కాశెట్టి మోహన్, తౌఫిక్, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చిన్న, ప్రశాంత్ కుమార్, శశికాంత్, రాజశేఖర్ రెడ్డి, నసిరుద్దీన్, మహబూబ్ హుస్సేన్, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీకాంత్, శంకర్, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఉన్నారు



## పోలింగ్ అధికారులు, సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చూడాలి

## ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ, నవంబర్ 28:-( వార్త మిర్రర్) రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ శాసన సభ నియజకవర్గ ఎన్నికల పోలింగ్ ఈ నెల 30న జరగనున్న సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని పోలింగ్ స్టేషన్లో పోలింగ్ అధికారులకు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీఓగార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ భోజన నిర్వాహక ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బందికి ఉదయం టిఫిన్ భోజన వసతులు సంబంధిత పాఠశాలలో గల మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో అక్కడే ఏర్పాటు చేయాలన్నరు. ఈ విషయంలో కార్యదర్శులు వారికి భోజనం వసతులు అందేటట్లు ఉండగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, బల్బులు, తాగు నీటి, మరుగుదొడ్లు, బాత్ రూంలలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. డివ్యాంగులకు లోకేషన్స్ బట్టి ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఎంఈఓ బాలాజీ నాయక్, మండల నోడల్ ఆఫీసర్ సాంబశివ, పంచాయతి కార్యదర్శులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ పాల్గొన్నారు.

## నేటి నుండి144 సెక్షన్

## అమలు ఏటూరునాగారం సిఐ మండల రాజు



ఏటూరునాగారం.,నవంబర్, 28, వార్త మిర్రర్,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతా వరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం సాయంత్రం 4గంటల తరువాత నుంచి,డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం 4గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ములుగు జిల్లా ఎన్నికల అధికారి,ములుగు జిల్లా కలెక్టర్,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు(ఎస్పీ) ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఏటూరునాగారం సీఐ మండల రాజు మాట్లాడుతూ ఏటూరునాగారం సర్కిల్ పరిధిలో ఐదుగురు లేదా?అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు,గుర్తులు,ప్లకార్డులు ధరించొద్దని,ప్రదర్శిం చొద్దని తెలిపారు మైకులు,లౌడ్ స్పీకర్లు వాడరాదని,రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు ,ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు విజయోత్సవ ర్యాలీలు,సభలు,సమావేశాలు నిర్వహించవద్దన్నారు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు ,టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గం లో

## బిఆర్ఎస్ గెలుపు ఖాయం.. ముద్దగోని రామ్మోహన్ గౌడ్



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా.ప్రతినిధి )... ఈ నెల 30వ తేదిన జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం చంపాపేట డివిజన్ లో నిర్వహించిన మహాపాదయాత్రలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగొని రామ్మోహన్ గౌడ్ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి సుధీరన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో చంపాపేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ 6 గ్యారెంటీలు

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 28:- (వార్త మిర్రర్)కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో పేదలకై పెట్టిన ఆరు గ్యారెంటీలను వంద రోజులలో అమలు చేస్తుందని మిర్యాలగూడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లిలో మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ గెలిపించాలని మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాయం రజిత, యాదగర్ పల్లి ఎంపీటీసీ వెంకటమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు యాదగిరి, చంద్రమౌళి, చక్రి, రేణుక తో పాటు నాయకులు నాగిరెడ్డి వెంకట్రెడ్డి, సయ్యద్ షరీఫ్ లతో కలిసి గ్రామమంతటా డప్పు వాయిద్యాలతో ర్యాలి నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. యాద్గార్ పల్లి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలు అందజేసి హస్తం గుర్తుకు ఓటేసి బత్తుల లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.




## ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కొరకై వెల్జాల్ గ్రామంలో 6000 మందితో భారీ ర్యాలీ

### బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ రాష్ట్ర నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 28కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎన్నికలో భాగంగా బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జయపాల్ యాదవ్ కి మద్దతుగా బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 6000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారుబడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత మరోసారి ఆయన గెలుపులో భాగం అవుతామని చుట్టుపక్కల గ్రామాలతో పాటు మద్దతు తెలియజేశారు.ఈ భారీ జనాన్ని చూస్తున్నా ప్రజలు ఎన్నికల ప్రచారం లా కాకుండా విజయోత్సవ భారీ ర్యాలీగా కనిపిస్తుంది అని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎల్లుండి జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్. ఎంపీపీ నిర్మలా శ్రీశైలం గౌడ్.మార్కెట్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,మండల పార్టీ అధ్యక్షుడు. శంకర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు.పద్మ నరసింహ,గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీ.ఆర్.ఎస్ శ్రేణులు ,యువకులు ,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా క్షేత్రంలో ఉండే సేవకులను గుర్తించండి

### నకిరేకల్ బిఎస్పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని

చిట్యాల వార్తా మిర్రర్:నాయకులు ఇచ్చే మద్యం,డబ్బుకు లొంగదని, ప్రజాక్షేత్రంలో ఉండే సేవకులను గుర్తించి ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని కోరారు .మంగళవారం వట్టిమార్తి,నేరడ , చిట్యాల మునిసిపల్ కేంద్రంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గడప గడప తిరుగుతూ ఏనుగు గుర్తుకు ఓట్ వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ సామాన్యుల కోసం బీఎస్పీ పార్టీ సమరం ప్రారంభించిందని, ఈ ప్రజా సమరంలో ప్రతి ఒక్కరూ మార్పు కోసం సహకరించాలని ఆమె సూచించారు. ఇక్క దున్నటువంటి నాయకులు ఒకరినొకరు దూషించుకోవడానికి, దాడులు చేసుకోవడానికి తీరుతలేదు ప్రజా సమస్యలు ఏమి పట్టించుకుంటారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజల దీవెనతో గెలిచిన నాయకులు ప్రజా సంక్షేమ పనులు మానుకొని, స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. నియో జకవర్గంలో ప్రతి విభాగంలో మాఫియా ఏర్పడిందని, మాఫియా నుండి ప్రజలు రక్షించుకోవాలంటే బెహన్ జీ మాయావతి బిఎస్పి పార్టీని ఆశీర్వదించాలని ఆమె సూచించారు.ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసేటువంటి సేవకులను గుర్తించి, బీఎస్పీ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఏనుగు గుర్తుపై ఓటేసి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యల కోసం అసెంబ్లీలో ప్రశ్నిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు జోగు శేఖర్, మునిసిపల్ అధ్యక్షులు ప్రశాంత్, గాదె ఎల్లేష్, రమేష్, మహేష్, మల్లేష్, వినయ్, మల్లికార్జున్, పాల్గొన్నారు



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యువజన, ఎన్ఎస్యూఐ ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు ఉదయంయువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ ఆత్మకూరు టౌన్ లో యువకులంతా కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటి ఇంటికి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెసు పార్టీ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా విజృంభించిన చివరి రోజు ఎన్నికల ప్రచారం

### కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల్లోకి విస్తరించిన కాంగ్రెస్ కసిరెడ్డి గెలుపు కోసం మద్దతుగా కల్వకుర్తి పట్టణ విధుల్లో 10,000 మందితో పెద్ద ఎత్తున ర్యాలీ

మార్పు రావాలి కాంగ్రెస్ రావాలిర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీపీ మంద జగన్నాథం,సిడబ్ల్యూసి ముఖ్య నాయకులు చెల్లా వంశీచంద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాసింగ్ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే విననని ఈ మాట అప్పట్లో మహేష్ బాబు బాగా సెట్ అయింది.వర్తమానంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నూటికి నూరు శాతం ఈ డైలాగ్ సెట్ అయిపోయింది.ఎందుకంటే అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీలు సైతం కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకై గ్రామ గ్రామాన కసిరెడ్డి నారాయణరెడ్డికి బ్రహ్మరథం పడుతూ కసిరెడ్డి కల్వకుర్తి అభివృద్ధికి చిరునామాగా నిలువబోతుండనీ చివరి రోజు ఎన్నికల ప్రచారం కావడంతో కల్వకుర్తి టౌన్ లో పెద్ద ఎత్తున వేలాదిమంది సమక్షంలో ర్యాలీ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రసంగించారు.ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మంద జగన్నాథం,సిడబ్ల్యూసి ముఖ్య నాయకులు చెల్లా వంశీచంద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాసింగ్లు హాజరయ్యారు.10,000మదితో కల్వకుర్తి,వెల్దండ పట్టణ విధుల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తూ రైతుల పాదాలు తడుపుతమన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందిస్తానని, నియోజక వర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతి మండల కేంద్రంలో 50 పడకల అన్ని వసతులు కలిగినటువంటి ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగుపరుస్తానని అన్నారు. ప్రతి గ్రామానికి ప్రజా రవాణా సౌకర్యం కల్పిస్తానని అన్నారు. గ్రామ గ్రామానికి బిటి రోడ్లు ఏర్పాటు చేసి, మండల కేంద్రానికి అనుసందానం చేస్తానని అన్నారు. ప్రతి పేదించి అర్హులైన మహిళలకు సొంతింటి కల సాకారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ అందించే ప్రతి పథకాన్ని అర్హులైన నియోజకవర్గ ప్రజలకు అందేలా చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే కల్వకుర్తి అభివృద్ధి జరుగుతుందని నాయకులు పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలే రాష్ట్ర బిజెపిని గెలిపిస్తాయి

### బిజెపి లోకి గంగలి వెంకటయ్య యాదవ్

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 28 చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ చింతపల్లి మండల సీనియర్ నాయకులు గంగలి వెంకటయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై దేవరకొండలో జరిగిన బిజెపి ప్రజా ఆశీర్వాద సభకు హాజరై బిజెపి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేందర్ ఫడ్నవీస్ సమక్షంలో బీజేపీ మండల అద్యక్షులు శివర్ల రమేశ్ యాదవ్ అధ్వర్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.వారికీ భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల పార్టీ తరపున హృదయ పూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, కుకుడపు రామకృష్ణ, గుండ్లపల్లి లక్ష్మణ్, కొప్పుల తిరుమల్ ,బొడ్డు మహేష్ ,గొడుగు శీను, ఉప్పరమోని కిరణ్, ధరణి పతి రమణారావు, దావ శ్రీను, మోర వెంకటరమణ, అంకూరి నరసింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్త వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు లబ్ధి చేకూరుస్తుందన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బీఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించి, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను మూడోసారి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిరుమర్తి లింగయ్య గెలుపుతోనే నకిరేకల్ నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందన్నారు. గ్రామంలోని పెద్ద నాయకత్వం మొత్తం ఉరుమడ్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పిలాయిపల్లి కాల్వ నుండి గ్రామానికి చెరువులు నింపడం, లింకురోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలతో పాటు ప్రతి పేద కుటుంబానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి చేదోడు వాదోడుగా ఉంటూ ఈ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం మలిదశ తెలంగాణ ఉద్యమ నేత బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇస్తూ సంక్షేమపాలన చేయడం వలన రాష్ట్రం నేడు సుభిక్షంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రాన్నిఆదర్శంగా నిలిపాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ మర్రి అబ్బయ్య, జన్నపాల శ్రీను, రూపని భిక్షం, రూపని యాదయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, దుబ్బ గోపాల్, మందుగల కుమార్, బోయ స్వామి, మర్రి యాదయ్య, రొయ్య వెంకయ్య, పల్లపు రామకృష్ణ, పల్లపు లక్ష్మీనరసింహ, వెంకటేష్ , వస్కుల స్వామి, రూపని నరసింహ, నడింపల్లి గోపాల్, మర్రి అశోక్, పల్లపు శివశంకర్, నర్సింహా, వెంకటేష్, మధు, మల్లేష్, గోపాల్ రమేష్, శ్రీను, శ్రీశైలం, ఎల్లయ్య యాదయ్య, నరేష్, మహేష్, పాకాల బచ్చయ్య, అనంతుల శంకరయ్య, యాదయ్య, గుత్తా యువసేన నాయకులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, యువజన నాయకులు తదిరులు పాల్గొన్నారు.




## పల్లవి మోడల్ స్కూల్లో ఆకట్టుకున్న ఇంటర్ స్కూల్ ఈవెంట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28....... నిదాన పేరుతో పల్లవి మోడల్ స్కూల్లో మొట్టమొదటి ఇంటర్ స్కూల్ ఈవెంట్ 2023 నిర్వహించారు. తొలిరోజు వాలీబాల్ పోటీలకు మైదానం అందంగా ముస్తాబైంది. విద్యార్థులు ఆటలో ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్, రిఫరీలు, కోచ్ లు గేమ్ ను ప్రారంభించేందుకు బెలున్లను ఎత్తిన తర్వాత గేమ్ ప్రారంభమైంది. ఈ పోటీలో మొత్తం 8 పాఠశాలలు పాల్గొన్నాయి. అందులో ధాత్రి మోడల్ స్కూల్, గండిపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తిరుమలగిరిలోని గవర్నమెంట్ బాయ్స్ స్కూల్, బోవెన్ పల్లి పల్లవి మోడల్ స్కూల్, ఏరోసిటీలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సెయింట్ మేరీస్ స్కూల్, కీసరలోని పల్లవి మోడల్ స్కూల్, తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు ధాత్రి మోడల్ స్కూల్ ఒకదానికొకటి గట్టి పోటీ ఇచ్చాయి. అయినప్పటికీ, ధాత్రి మోడల్ స్కూల్ మొదటి బహుమతిని అందుకుంది. ప్రభుత్వ మోడల్ స్కూల్ మొదటి రన్నర్, గండిపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ రెండో రన్నర్ గా నిలిచాయి. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కిరణ్ ముఖ్య అతిథిగా ఈవెంట్ కు హాజరయ్యారు. ఆయన అనేక ప్రశంసలు, అవార్డులు పొందిన వ్యక్తి కావడంవల్ల.. అతని క్రీడాస్ఫూర్తి గొప్పతనం, వినయం విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయి. ఉత్తమ క్రీడాకారులకు ప్రశంసా పత్రాన్ని అందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మిసాగర్, కిరణ్ జట్లకు వారి అసాధారణమైన క్రీడా సామర్థ్యాలకు బహుమతులు అందించారు.రెండో రోజు కార్యక్రమంలో విద్యార్థులు కథలు చెప్పడం, వక్తృత్వం మరియు ఎక్స్టెంపోర్ వంటి విభిన్న సాహిత్య పోటీలలో తమ ప్రతిభను కనబర్చారు. మూడు కేటగిరీలలో సోలో డ్యాన్స్ , గ్రూప్ డ్యాన్స్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి డాక్టర్ సంగీతా మోత్కర్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సాగర్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ రాకేస్ (ఆర్ట్ ఆఫ్ లివింగ్) సీఈఓ అబ్దుల్, డ్యాన్స్ అండ్ ఫిట్నెస్ కోచ్ లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏరోసిటీలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి మోడల్ స్కూల్, నీరజ్ ఇంటర్నేషనల్ స్కూల్, మహేంద్ర హిల్స్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మరియు తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్ స్వంత విద్యార్థులు కూడా సాహిత్య,సాంస్కృతిక కార్యక్రమాలలో బహుమతులు పొందారు. జడ్జిగా వ్యవహరించిన డా. సంగీతా మోత్కర్ తీర్పు ప్రక్రియను ఎంతో నిష్పక్షపాతంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. తాము భవిష్యత్తులో కూడా ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సాగర్ తెలియజేశారు.



## అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 28అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గుత్తి బాలస్వామి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విజయం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా జైపాల్ యాదవ్ గెలుపు ఖాయమైందని ఆయన అన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి కేవలం 9 నెలల సంవత్సరాల్లో చేసి చూపించిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్ని వారు కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ఎన్నో పథకాలు చూసి దేశంలోని వివిధ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని వారి రాష్ట్రంలో అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నానన్నారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందని. కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని బిజెపి పార్టీ చూస్తుందని ఈ రెండు పార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో చోటు లేదని ఈ పార్టీలకు నవంబర్ 30 ఎలక్షన్ రాష్ట్ర ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వర్ణ జయరాం నాయక్. తొమ్మిదవ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి-కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం రావాలి

### "ఇందిరమ్మ రాజ్యం వస్తుంది పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి పక్క ఇల్లు నిర్మిస్తాం"

### "హస్తం పేదల నేస్తం కాంగ్రెసు పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం'



ఆత్మకూర్(ఎం) వార్త మిర్రర్ నవంబర్ 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని ఆత్మకూరు(ఎం )మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని, ప్రతి మహిళకి గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా పేరు మీద రైతులకి 15000, కౌలురైతులకు 12000 రూపాయలు, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి,ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య యాదవ్,మాజీ సర్పంచ్లు కోస్న కిష్టయ్య యాదవ్, కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెసు పార్టీ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి,తుమ్మల అంజమ్మ, నోముల లక్ష్మీనర్సింహ రెడ్డి,బట్టు నర్సయ్య, బట్టు యాదయ్య, కొమిరెల్లి యాదమ్మ మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు తోల్పునూరి రాజయ్య గౌడ్, నాగం సంజీవరెడ్డి,కాంగ్రెసు పార్టీ నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి,కోస్న మల్లేష్ యాదవ్, కొమిరెల్లి నరెందర్ రెడ్డి, కొమిరెల్లి స్వాతి, నోముల నర్సిరెడ్డి, నోముల వినోద, గొడ్డటి సుశీల ఎల్లయ్య, తోటకూరి సంధ్య మల్లేష్ యాదవ్, తోటకూరి పద్మస్వామి, తోటకూరి మల్లేష్, తోటకూరి స్వామి, సిలువేరు అంజయ్య యాదవ్, సిలువేరు కావ్య, నోముల లక్ష్మమ్మ వీరారెడ్డి, నోముల లక్ష్మమ్మ సత్తిరెడ్డి, సప్పిడి జలేందర్ రెడ్డి, సప్పిడి భారతమ్మ, సప్పిడి ఉమారాణి, నోముల అంజిరెడ్డి(పట్వారి)నోముల రూప, తుమ్మల గోపాల్ రెడ్డి, తుమ్మల ప్రమీల, తుమ్మల నరెందర్ రెడ్డి, తుమ్మల రాణి, కొమిరెల్లి శంకర్ రెడ్డి, కొమిరెల్లి భాగ్యమ్మ,వేముల సైదులు, వేముల స్వేత, కోల పద్మ అంజయ్య గౌడ్, కోల సుజాత మల్లయ్య గౌడ్, కోల భాగ్యమ్మ అంజయ్య గౌడ్, కోస్న పెద్ద అనిత అంజయ్య, కోల అంజయ్య గౌడ్,కోస్న నర్సయ్య, తోల్పునూరి రమేష్ గౌడ్, బట్టు సుగుణమ్మ, నోముల జానమ్మ,కావటి రామనర్సమ్మ, కావటి దశరథ,తోల్పునూరి శివ్వమ్మ,వేముల మారయ్య,కొమిరెల్లి మల్లమ్మ, కోస్న నాగరాజు యాదవ్, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు పాల్గొని గ్రామంలోని వీధుల్లో ఇంటింటికి గడపగడపకు తీరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎం బ్యాలెట్ నందు ఓటు వేసే విదానంపై అవగాహన కల్పిస్తు భారీఎత్తున ప్రచారం నిర్వహించారు.



## మంగళవారం సాయంత్రం నుంచి ముగిసిన తెలంగాణ ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : హైదరాబాద్, దాదాపు నెల రోజులపాటు హెూరాహెూరీగా కొనసాగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. మంగళవారం రోజు సాయంత్రం 5 గంటలకు ప్రచారపర్వం పరిసమాప్తం అయింది.రాజకీయ నాయకుల మైకులు, ప్రచార వాహనాలు, పార్టీల పాటలు ఎక్కడికక్కడ ఆగిపోయినవి. ఈసీ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుంది. కాబట్టి తెలంగాణ పోలింగ్ గురువారం జరగనుండడంతో మంగళవారం సాయంత్రం ప్రచారం ముగిసింది. దీంతో మిగిలిన అతికొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ఎన్నికల ప్రచారం ముగిసింది వెంటనే 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. 48 గంటల పాటు మద్యం దుకాణాలను మూసేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. మంగళవారం సాయంత్రం నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు ఎలాంటి ప్రచారానికి వీలుండదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు తెలంగాణ నుంచి వెళ్లిపోవాలి ఎన్నికల సంఘం నియమాల ప్రకారం.టీవీలు, సోషల్ మీడియాలో కూడా ప్రకటనలు మూగపోయినవి. అయితే పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ఎంసీఎంసీ (మోడల్ కోడ్ మీడియా కమిటీ) నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇదిలావుంచితే ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీలు తమ చివరి ప్రయత్నాలను మొదలుపెట్టాయి. ఓటర్లకు పంచేందుకు పెద్ద మొత్తంలో డబ్బు తరలి వెళ్తోందని ఇప్పటికే రిపోర్టులు వెలువెడుతున్నాయి. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోలింగ్ కోసం అధికారులు బయలుదేరటానికీ సంసిద్ధంగాఉన్నారు.



## కూరెళ్ళలో బిఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో మంగళవారం ఉదయం గోంగిడి సునిత మహేందర్ రెడ్డి గెలుపుకై భారీగా ర్యాలీ నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ భాషాబోయిన ఉప్పలయ్య యాదవ్. బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తన పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు డప్పులతో కోలాటాలతో భారీగా ర్యాలీ తీసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్న నరేంద్ర మోడీకే మా సంపూర్ణ మద్దతు

### "ఎంఆర్పిఎస్ జాతీయ పొలిటికల్ బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ"

### బిజెపికి మద్దతు ఇద్దాం కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్న నరేంద్ర మోడీకే మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను,ఎందుకంటే ప్రధానమంత్రి హెూదాలో మన దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నరేంద్ర మోడీ తన మనసులో ఉన్న ఆశయాలు పార్లమెంట్ ద్వారా పరిష్కరిస్తూ వస్తున్నారు, కేంద్రంలో పాలించిన గత పాలకులకు భిన్నంగా అనేక నిర్ణయాలు తీసుకుంటూ,తమ ప్రభుత్వం ద్వారా అనేక సమస్యలు పరిష్కరిస్తూ,దేశాన్ని ముందుకు నడిపిస్తున్న విషయం కూడా మనం చూస్తున్నాం,పారేడ్ గ్రౌండ్లో జరిగిన విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొని,మా సమస్యలు విని ఎస్సీ వర్గీకరణ చేస్తానని నమ్మకాన్ని ఇచ్చాడు,అందువల్ల తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో, మనం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయడం ద్వారా బిజెపికి మరింత శక్తినిచ్చిన వాళ్ళం అవుతాం,అందుకే బీజేపీకి మద్దతు ఇద్దాం కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం తద్వారా ఎస్సై వర్గీకరణ సాధించుకుందాం,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటికల్ బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రగుంట ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు హరీష్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రేమ్ మాదిగ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ సరేష్,ఓబిసి మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనితారెడ్డి,వివేకానంద గౌడ్,సూర్య ప్రకాష్ గౌడ్,బందారు సత్యనారాయణ,లోడి వెంకటయ్య,లక్ష్మణ్ మాదిగ,నారాయణ మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ,గట్టు రాములు మాదిగ,సురేష్ మాదిగ,అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి సేవకుడిగా పని చేస్తా-బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 :యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గం,తుర్కపల్లి,సాయిగూడెం,కొలనుపాక,గ్రామల్లో అ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పాల్గొన్నారు.ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.



## కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఎస్సీ 57 ఉపకులాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : తెలంగాణ రాష్ట్ర ఉపకులాల రాష్ట్ర కమిటి కన్వీనర్ పిల్లుట్ల పశుపతి నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రదాన కార్యదర్శి బాణాల మంగేశ్ తో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో 57 ఉపకులాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అని పిలిపునిచ్చారు, బిఆర్ఎస్ పార్టీ మాట ఇచ్చి మోసం చేసింది. 75సంవత్సరాలు గతించిన స్వతంత్ర భారత దేశంలో ఉపకులాలు అణిచివేతకు గురి అవుతున్న,ప్రభుత్వాలు పార్టీలు పట్టించుకోక పోవడం విచారకరం, మా పోరాటం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఉపకులాల సమస్య గుర్తించి ప్రత్యేక పైనన్స్ ఏర్పాటు కోసం చేవెళ్లలో డిక్లరేషన్ చేయడం సంతోషం.ముందుగా మా జాతులు ఉన్నాయని గుర్తించినందుకు హర్షం వ్యక్తం చేశాస్తూ,రాజకీయంగా కూడ అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.సోనియా గాంధీ, రాహుల్ గాంధి,మల్లిఖార్జున కర్గే,రేవంత్ రెడ్డి మా సమస్యలు విని స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు ఇచ్చిన హామీ నేరవేరుస్తాము అని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సీ 57 ఉపాకులాల తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాము.



## తండ్రి గెలుపుకై కూతురు పల్లెర్ల లో గడప గడపకు ప్రచారం

### "కాంగ్రెసు పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కూతురు బీర్ల శృతి"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్లలో తండ్రి గెలుపుకై కూతురు గడపగడపకు ప్రచారం చేస్తున్న బీర్ల ఐలయ్య కూతురు.మా నాన్న నాయకుడు కాదు సేవకుడు అంటు ప్రచారంలో ఓటర్లకు వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలుపుకు తమ గ్రామ ప్రజలు సహకారం అందించాలని ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కూతురు బీర్ల శృతి ప్రచారం చేస్తున్నారు. ఆమె వెంట కాంగ్రెసు పార్టీ మహిళ నాయకురాలులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురువారం జరగబోయే ఎలక్షన్లలో ఆగం కాకుండా ఓటు వేయండి

### "ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి. గురువారం రోజు జరగబోయే ఎలక్షన్లలో ఆగం కాకుండా ఓటు వేయండి. 24 గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ మనకు అవసరము. మూడు గంటలు ఇచ్చే రేట్ ఎంత రెడ్డి మనకొద్దు. రైతుబంధును అడ్డుకున్న కాంగ్రెసును ఓడిద్దాం. రైతుబంధు సృష్టికర్త కెసిర్ హైట్రిక్ సీఎంగా చూద్దాం. దయచేసి కారు గుర్తుకు ఓటు వేయగలరని మనవి అని ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదవారికి న్యాయం జరుగుతుంది

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదవారికి న్యాయం జరుగుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి రంగారెడ్డి విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు చెందాల్సిన భూములను కచ్చితంగా వారికి ఇస్తుందని హామీ ఇచ్చారు. దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, ఏ ఒక్కరికి కూడా ఇవ్వకుండా మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కొషిక ఐలయ్య, కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధనరాజ్, నాయకులు తాడిచెట్టు అశోక్ గౌడ్, దాసరి సుధాకర్, సామ భీమ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, కొత్త కురుమ కుమార్, తిరుమలేష్, గుండా శ్రీశైలం, చెక్క కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గ్రూపులో ప్రచారం నిషేదించబడిందిలి

### "జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెడంగే"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : ఎన్నికల నేపథ్యంలో భాగంగా పోలింగ్ రోజుకు ముందు48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ఎలాంటి బల్క్ ఎస్.ఎం.ఎస్. లు ప్రసారం చేయడం నిషేధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్. లను పంపరాదని తెలిపారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు 48 గంటల ముందు 28.11.2023 సాయంత్రం 5.00 గంటల నుండి 30.11.2023 సాయంత్రం 5.00 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ లో రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్. ప్రసారాలను నిలుపుదల చేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశించిందని, అందులో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్.ఎం.ఎస్, బల్క్ ఎస్.ఎం.ఎస్. లను పంపరాదని తెలిపారు. అభ్యంతరమైన ఎస్.ఎం.ఎస్. లను పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం జారీ చేయబడిన ఆదేశాల మేరకు పంపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఎస్.ఎం.ఎస్. లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్ణయించిన 48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గల ఎస్.ఎం.ఎస్. ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ ఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూ తేదీ 28.11.2023 సాయంత్రం 5.00 గంటల నుండి 30.1.2023 సాయంత్రం 5.00 గంటల పోల్ ముగసే వరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు.

## ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలి ఎస్పి సన్ ప్రీతీ సింగ్



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:నవంబర్ 28:స్వేచ్ఛాయుత%శీ%గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలకు పటిష్టభద్రత ఏర్పాట్లు పూర్తి చేశాం తెలంగాణ అసెంబ్లీ -2023 ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలుజిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పత్రిక విలేకరుల సమావేశము లోతెలిపారుతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ నవంబర్ 28వ తేదీమంగళవారం సాయంత్రం 5 గంటల తరువాత నుంచి డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ గారు తెలిపారుశాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్ క్విక్ రియాక్షన్ టీమ్స్ ఒఆర్టి స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారుఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదని,మ రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు విజయోత్సవ ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించవద్దన్నారుధర్నాలు, రాస్తారోకోలు ఊరేగింపులు టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.? తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 0412 2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరుజిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు



## సమస్యయత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కేంద్ర పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సమస్యయత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కేంద్ర పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ ఐపీఎస్. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మరియు కోరటికల్ గ్రామాల్లో పర్యటించి సమస్యయత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వీరితోపాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, ఇంచార్జి ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ,స్థానిక పోలీసు సబ్ఇన్స్పెక్టర్ డి నాగరాజు సెక్టార్ ఆఫీసర్, పోలింగ్ కేంద్రాల బిఎల్ఓలు అబ్జర్వర్ తో పాటు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కొరకు పాలడుగు గ్రామంలో ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నా మోత్కూర్ మండల బిజెపి రూరల్ ఉపాధ్యక్షుడు గూదే మదుసూధన్ యాదవ్ మరియు నాయకులు, కార్యకర్తలు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన నియోజకవర్గంలో జాతీయ రహదారుల అనుసంధానంగా మెగా ఇండస్ట్రియల్ జోన్ పార్కు ఏర్పాటు చేస్తాం.నా సొంత నిధులతో అన్ని గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. అన్ని హంగులతో కూడిన మౌలిక సదుపాయాలతో పాటు కొత్త పాఠశాలలు %డ% డిగ్రీ కళాశాలల నిర్మాణం.మండలానికి ఒక ఉచిత కంప్యూటర్ కోచింగ్ సెంటర్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు. నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం (సైనిక్ స్కూల్) ఏర్పాటు.మన నియోజకవర్గంలో నిరుద్యోగ యువతి, యువకులకు ప్రతి యేటా 25,000 ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తాం.





## చివరి రోజు జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం

### -నినాదాలతో హెూరెత్తిన ప్రచారం

మందమర్రి వార్త మిర్రర్ నవంబర్ 28పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చివరి రోజు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచార%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....పట్టణంలోని 24 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచార%శీ% నిర్వహించారు. అనంతరం పట్టణంలోని యాపల్ నుండి పాత బస్టాండ్ మీదుగా మార్కెట్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ కార్యకర్తలతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి మహా యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగించేందుకు మరొసారి తనకు అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.బిజెపి ఆధ్వర్యంలో......చెన్నూర్ నియోజకవర్గంలో బిజెపి నుండి పోటీ చేస్తున్న దుర్గం అశోక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచార%శీ% నిర్వహించారు. సందర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి అభ్యర్థి దుర్గ%శీ% అశోక్ మాట్లాడారు. స్థానికున్ని అయిన తనను ఆదరించి జరిపించాలని కోరారు తనను ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో నుండి చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.




## ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెల్పిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే

అత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : మంగళవారం నాడు ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ...ఈనెల 30 వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ మంగళవారం రోజుతో పూర్తి అవుతుందని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ఓటరు సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చే వారు తమ వెంట 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రేపు ఉదయం పోలింగ్ సిబ్బంది అందరూ సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో రిపోర్టు చేస్తారని తెలిపారు. భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు సంబంధించి ఇండోర్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగుకు 72 గంటల ముందు నిఘాను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ సందర్భంగా మంగళవారం రోజు సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ రోజు పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వర్తిస్తుందని, 144 సెక్షన్ మంగళవారం రోజు సాయంత్రం నుండి వర్తిస్తుందని తెలిపారు. వార్తా పత్రికలలో అభ్యంతకర, తప్పుదోవ పట్టించే ప్రకటనల పట్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసేందుకు గాను, ప్రకటనల ముందస్తు ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి వీలుగా అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు కలెక్టరేటులో ఏర్పాటు చేయబడిన ఎం.సి.ఎం.సి. కమిటీ ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉందని తెలిపారు. డిసెంబరు 3 వ తేదీన భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.లడిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర పోలీసు బందోబస్తు వివరిస్తూ.. మంగళవారం రోజు సాయంత్రం 5 గంటల నుండి లిక్కర్ అమ్మకాలపై నిషేధం ఉందని, అలాగే ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయరాదని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సివిజిల్, 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు సంబంధించి అన్ని టీములు యాక్టివ్ గా ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో క్విక్ రెస్పాన్స్ టీము పనిచేస్తుందని, ఐదు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో, 200 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు ఉంటాయని, ఇప్పటి వరకు 11 కోట్ల 73 లక్షల విలువ గల లిక్కర్, నగదు, గంజాయి, బహుమతులకు సంబంధించినవి జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1291 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలు కౌంటింగ్ తరువాత గోదాముకు వెళ్లేంత వరకు వంద శాతం పూర్తి బందోబస్తు ఉంటుందని తెలిపారు . 9 అబ్జర్వేషన్ టీములు మఫ్టీలో పని చేస్తున్నాయని, జిల్లా లోని మొత్తం 812 పోలింగ్ కేంద్రాలలో సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సహకరించాలని కోరారు.విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు ఏ.భాస్కరరావు పాల్గొన్నారు.

# మహేశ్వరం పోరులో సబితా రెడ్డిదే పై చేయి

వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 28 : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా మహేశ్వరం చెప్పవచ్చును.గ్రామీణ,పట్టణ ఓటర్ల కలయికతో,రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలతో మినీ ఇండియాను తలపిస్తుంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సుమారు 52 కంపెనీలు రాగా,లక్ష ఉద్యోగాలు లభించే ఫ్యాక్స్ కాన్ కూడా ఈ ప్రాంతంలో రానుండటంతో మరో సైబరాబాద్,మరో గచ్చిబౌలిగా ఈ ప్రాంతం మారబోతుంది.భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సబితా రెడ్డి కోరిక మేరకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే వాగ్దానం చేసారు. అభివృద్దే సబితా రెడ్డి ఎజెండా.మహేశ్వరం నియోజకవర్గములో 176 కోట్లతో 450 పడకల ఆస్పత్రితో మెడికల్ కళాశాల మంజూరు కాగా మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి లు శంకుస్థాపన సైతం చేసారు. ఇవే కాకుండా పెద్ద ఎత్తున విద్యాలయాలు, రోడ్లు,నాళాల అభివృద్ధి, అర్బన్ ఫారెస్ట్ పార్కులు,చెరువుల సుందరికరణ,లాంటి కార్యక్రమాలతో పాటు సుమారు 3 వేల కోట్లతో ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి చేసారు.మహేశ్వరం నియోజకవర్గములో రైతు బంధు పథకం ద్వారా ఇప్పటివరకు 389 కోట్లు,రైతు భీమా ద్వారా 24 కోట్లు,రుణమాఫీ క్రింద 87 కోట్లు ,ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణాలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల ప్రభుత్వ సహాయం అందింది.నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో 16 కోట్లతో సమీకృత మార్కెట్ సముదాయాల నిర్మాణం,8 కోట్లతో మోడ్రెన్ దోబీ ఘాట్ లు, గొర్రెల పంపిణీకి 42 కోట్లు,చేపల పంపిణీకి 5 కోట్లు,ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవం పొందిన 2029 మంది మహిళలకు కేసీఆర్ కిట్లు,నియోజకవర్గములో 84 కుల సంఘాలకు స్థలాలు కేటాయించి ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించి పనులకు శంకుస్థాపనలు చేసారు. మహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. కార్పొరేషన్ పరిధిలో ట్ర%శీ%క లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపటం జరిగింది. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయి.తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుంది.నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరికరణ పనులు చేపట్టడం జరిగింది.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తాము అని సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు.నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేయగా వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుంది.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేయటం జరిగింది .అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసారు.మహేశ్వరం నియోజకవర్గములో 280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాము.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేశాము. పురాతన దేవాలయాల అభివృద్ధికి 10 కోట్లు,450 కోట్లతో రోడ్ల అభివృద్ధి, పంచాయతి రాజ్ శాఖ ద్వారా 284 కోట్లు,దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం పర్యటనలో160 కోట్ల నిధుల వరాల జల్లు కురిపించగా పనులు జరుగుతున్నాయి. అలుపెరగని బాటసారి....భూదేవి అంతా ఓపిక అంటూ ముఖ్యమంత్రి చేత ప్రశంసలు.అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి ప్రదాతగా నియోజకవర్గ ప్రజల్లో మంచిపేరు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గములో సబితా ఇంద్రారెడ్డి తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ఒక్క రోజులో 18 గంటల వరకు కూడా నియోజకవర్గ పర్యటనలు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తుండటంతో ప్రజలందరి చేత మన్ననలు పొందుతున్నారు.తాజాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా భూదేవి అంతా



ఓపిక,ఓర్పు,సహనంతో సబితా రెడ్డి పనిచేస్తారని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించటం ఇపుడు హాట్ టాపిక్ గా మారింది.తన నియోజకవర్గములోని ముంపు ప్రాంతాల సమస్యలపై పేపర్ల క్లిప్పింగ్స్, వీడియోలు,తాను మోకాల్లోతు నీళ్లలో తిరిగిన విధానం చూసి జంట నగరాల్లో, శివారు మునిసిపాలిటీ లలో వేయి కోట్లతో నాలాల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు అవి నేడు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు.అది సబితా రెడ్డి పుణ్యమే అంటూ ప్రకటించటంపై కాలనీల వాసుల నుండి హర్షధ్వానాలు వ్యక్తం అవుతున్నాయి.నియోజకవర్గముపై ఇంత మనసు పెట్టి పనిచేసే ఎమ్మెల్యే దొరకటం మహేశ్వరం నియోజకవర్గ ప్రజల అదృష్టం అని పేర్కొనటంతో నియోజకవర్గములో సబితా రెడ్డి గ్రాఫ్ బాగా పెరిగిందని చెప్పవచ్చును.విద్యా శాఖ మంత్రిగా బిజీగా ఉన్న రోజుకు ఒకేసారి అయిన నియోజకవర్గ పర్యటన చేస్తారని ప్రజలే చర్చించుకుంటున్నారు.కరోన సమయంలో అయితే నియోజకవర్గముతో పాటు రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లో పర్యటించి ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనిపించని వాళ్ళు నేడు ఓట్ల కోసం వస్తున్నారని ఆమె తన ప్రత్యర్థులపై విమర్శలు చేస్తున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు %ఱ/ం% రియల్ లీడర్ తో పోటీ.మహేశ్వరం నియోజకవర్గములో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక రియల్ లీడర్ తో పోటీ చేస్తున్నారని ఎన్నికల ప్రచారంలో భాగంగా సబితా ఇంద్రారెడ్డి పేర్కొంటున్నారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని తెల్లవారు జామున లేచినప్పటి నుండి రాత్రి వరకు ప్రజాసేవలోనే ఉంటానని అంటున్నారు. కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులు ఇప్పటికే తనపై పోటీ చేసి ఓడిపోయారని అప్పటి నుండి ప్రజలకు కనిపించకుండా పోయి ఎన్నికలు రాగానే నేడు సేవ అంటూ ముందుకువస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తప్పకుండా తనను ఆశీర్వదిస్తారనే నమ్మకం ఉందని ఆమె ధీమాతో ఉన్నారు.రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,సబితా రెడ్డి మళ్లీ గెలిచి మంత్రి అవుతారని బిఆర్ఎస్ నేతలు,అభిమానులు పేర్కొంటున్నారు. ఇతర పార్టీల వారు గెలిస్తే ఎమ్మెల్యేకె పరిమితం అవుతారని నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుంటుందని,అభివృద్ధి కొనసాగలంటే సబిత రెడ్డి రావాలని బిఆర్ఎస్ శ్రేణులతో పాటు ప్రజలు సైతం పేర్కొంటున్నారు.రంగారెడ్డి జిల్లాలో ప్రధాన పార్టీల నుండి పోటీలో ఉన్న ఏకైక మహిళగా సబితా రెడ్డి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి మహిళ హోమ్ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ ప్రభుత్వంలోను మొదటి మహిళ మంత్రిగా పనిచేస్తున్నారు.రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లో ప్రస్తుత ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుండి పోటీ చేస్తున్న ఏకైక మహిళగా సబితా రెడ్డి నిలిచారు.మహేశ్వరం నియోజకవర్గములో కూడా ఆమె అభ్యర్థిత్వానికి మహిళలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. ఒక మహిళతో ఎంతో మంది నేతలు పోటీ పడుతున్నారని పార్టీలకతీతంగా మహిళల మద్దతు సబితా రెడ్డికే ఉంటుందని బిఆర్ఎస్ మహిళ సంఘ నేతలతో పాటు,వివిధ మహిళ సంఘాలు బహిరంగంగా మద్దతు ఇస్తున్నాయి.ఇలా ఏ కోణంలో చూసిన మహేశ్వరం నియోజకవర్గములో సబితా ఇంద్రారెడ్డి ముందంజలో ఉన్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నిఘా సంస్థలు,వివిధ సర్వేలలో కూడా ఇదే స్పష్టం అవుతోంది.



## దేవరకొండ నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ నిశ్శబ్ద విప్లవం

### దేవరకొండ ప్రజలు అధికార పార్టీపై నమ్మకం కోల్పోయారు

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం లోని అధికార పార్టీపై ప్రజలు విశ్వాసం కూలిపోయి బహుజన్ సమాజ్ పార్టీ గెలిపించడానికి కంకణ బద్దులవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. వారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికార పార్టీ 2000 నోటుకు కాంగ్రెస్ పార్టీ 1000 నోటుకు ప్రజలు తీసుకొని బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేయడానికి సన్నద్ధమయ్యారని ఆయన తెలిపారు ఎన్నికల్లో నీతి నిజాయితీపై ఒకవైపు అధర్మం మరొకవైపు పోటీ చేస్తుందని బహుజనుల యొక్క ఆకాంక్షలు నెరవేర్చే ఎన్నికలను ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు డిజిట్కు పైగా ఎన్నికల్లో గెలవబోతున్నారని ఆయన తెలిపారు. అధికార మదంతో ప్రజలను వాడుకొని గద్దెనెక్కే పార్టీలకు రోజులు దగ్గర పడ్డాయని ఎన్నికలు స్పష్టం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని విశ్వసిస్తూ బోధనల రాజ్యాన్ని కాన్సిరామ్ మాయావతి ఆలోచన విధానాలతో తెలంగాణలో మార్పులు చోటుచేసుకోబోతున్నాయని తెలిపారు ఈసారి జరిగే ఎన్నికల్లో హంగు తప్పదని ఆయన జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు వారాల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దున్న బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాదయ్య, బాంసెఫ్ అధ్యక్షులు ఏకుల రాజారావు మహిళా కన్వీనర్లు సహని, లలిత, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, ఎన్నికల కమిటీ కన్వీనర్ కామేపల్లి సైదులు, చేరికల కమిటీ చైర్మన్ కొండ్రపల్లి రమేష్, బి.వి.ఎఫ్ కన్వీనర్ భరత్. కో- కన్వీనర్ బాలు, మండల అధ్యక్షులు గొట్టే శ్రీనివాసులు, కూర శ్రీకాంత్, బిఎస్పి నాయకులు ఆరెకంటి జగన్, కామేపల్లి శంకర్ మహరాజ్, గడ్డం చరణ్ తేజ్, ఇంజమూరి అనిల్, ప్రియాంక అనూష అజయ్ నితిన్ మురళి వెంకటయ్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఎమ్మెల్యేగా బాలునాయక్ గెలుపు ఖాయం

### జిల్లేపల్లిలో బాలునాయక్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ శాసన సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలు నాయక్ గెలుపు కోరుతూ మంగళవారం దేవరకొండ మండలం జిల్లేపల్లిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సంకేపల్లి యాదవేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నరేష్ రెడ్డి అల్వాల్ రెడ్డి, విష్ణు, ధనరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి నమూనా బ్యాలెట్ ను చూపిస్తూ చేతి గుర్తు మీద ఓటు వేసి బాలునాయక్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బాలునాయక్ గెలుపు ఖాయమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, బాలు నాయకులకు మద్దతుగా ప్రచారానికి వెళితే ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు గొట్టే వెంకటయ్య, శేఖర్, యాదయ్య, లక్ష్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజ్‌గిరి లో మైనంపల్లి గెలుపును ఎవరు ఆపలేరు: పుప్పాల నవీన్ కుమార్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి మల్కాజ్‌గిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు గెలుపుని ఎవరు ఆపలేరని మల్కాజ్‌గిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుప్పాల నవీన్ కుమార్, మాకం ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోనగిరి పాండు నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్, సరళ కుమార్ ఆధ్వర్యంలో మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభివృద్ధికి తాను చేసిన కృషి ఎంతో ఉందన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ ప్రజల కోరిక మేరకు ఆర్ యు బి ఏర్పాటు, మౌలాలి కమాన్ సమస్య వరద ముంపు సమస్య పరిష్కరించడానికి బాక్స్ డ్రైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు సంచిలోతో వచ్చే నాయకులను నమ్మవద్దని తెలిపారు. 30 తారీకు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ,దిలీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం

### డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: నిరుపేదల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీత వేస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొత్త కురుమ సత్తయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ తుర్కయంజాల్ దళితుల సమస్యలను ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పరిష్కరించారని అన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, రాగన్నగూడ మాజీ సర్పంచ్ మేతరీ అంజయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ మేతరీ అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేతరి స్వామి, చెక్క మల్లయ్య, చెక్క బాల నర్సింహా, చెక్క సుధాకర్, కొమ్మని దయానంద్, మైలారం బాబు, వస్పరి బాబాయ్య, విజయానంద్ రెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం, చెవుల నరేందర్, జగన్, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టులో ఓటు లేకపోయినా, ఓటరు లిస్టులో పేరు గల్లంతు అయినా ఓటు వేయవచ్చునా

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 28 : 2023 సార్వత్రిక ఎన్నికల లో మీరు పోలింగ్ బూత్ కి వెళ్లేసరికి అక్కడ మీ ఓటు లేకపోయినా ఓఆర్ (%ూ=%) ఓటర్ లిస్ట్ లో మీ పేరు గల్లంతైనా... మీ ఓటరుకార్డు మరియు ఆధార్ కార్డు చూపించి సెక్షన్ "49ఎ" క్రింద "చాలెంజ్ ఓటు" వేయొచ్చు.మీ ఓటు అప్పటికే వేరే ఎవరైనా వేసేసినట్లయితే, భయపడకుండా ధైర్యంగా "టేండర్ ఓటు" అడగొచ్చు.ఏ బూత్ లో అయినా 14% దాటి టెండర్ ఓట్లు" పోలైతే, అక్కడ రీ-పోలింగ్ జరుగుతుంది. ఈ మెసేజ్ ఎలక్షన్ల సమయానికి అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది.ఓటర్ల అవగాహన కలిపించాల్సి ఉంది.ఎన్నికల్లో అక్రమాలు అరికట్టడానికి పౌరులుగా మన వంతు బాధ్యతను నిర్వహిద్దాం.



## జోరుగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గ చిట్యాల మున్సిపాలిటీలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాల్లో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చిన్నమల్లయ్య ,పోకల దేవదాస్ ,గుడిపాటి లక్ష్మి నరసింహ, కాట%శీ% వెంకటేశ్, కౌన్సిలర్ రేముడాలలింగస్వామి, కోనేటి కృష్ణ ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్ ,కోసనం అశోక్ జిట్టా చంద్రకాంత్ ,పాల శివ ,జిట్ట బిక్షం కళ్లెం ,నరసింహ ,ఎస్.కె ఇబ్రహీం ,జిట్టా చిన్న స్వామి, బిక్షం,తదితరులు పాల్గొనడం జరిగిందిచిట్యాల మున్సిపాలిటీ 1 వార్డు శివనేని గూడెంలో వేముల వీరేశం అన్నకు భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం చేసి చెయ్యి గుర్తుకు ఓట్ వేయాలని అభ్యర్థిస్తున్న కార్యక్రమంలో వీరేశం అన్న గారి తనయుడు విపుల్ నిన్న శివ నేని గూడెం లో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకటరెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొకల దేవదాసు పాల్గొన్నారు.కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని, ఇంటి ఇంటికి వెళ్ళి చేయడం జరిగింది. అనంతరం బోజన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యురాలు మాలిగె వాణిలింగస్వామి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు మాలిగె వాణి, బీఆర్ఎస్ నాయకులు మాలిగె లింగస్వామి, అచ్చిన లింగస్వామిలు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బండ గిరిజ, పార్టీ సీనియర్ నాయకుడు బండ అంజయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ గోపగోని నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ గెలుపే లక్ష్యం

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కుటుంబ సభ్యులు నోముల జయలక్ష్మి, మానసలు తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని స్నేహ పురి కాలనీ, సి ఆర్ పి ఎఫ్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని వివరించారు. అన్ని వర్గాల శ్రేయస్సు కోసం బిజెపి మేనిఫెస్టో తయారు చేసిందని, అందులో ఉచిత విద్య, వైద్యం, పెట్రోల్ పైన జిఎస్టి, ఉచిత రేషన్ , సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ మొదలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, బిజెపి నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, మోహన్ గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం
## తలకొండపల్లి మండలలో బి ఆర్ ఎస్ పార్టీ భారీ ర్యాలీ
## రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 28తలకొండపల్లి మండలం లో కల్వకుర్తి నియోజవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి జయపాల్ యాదవ్ గెలుపు కొరకు జయపాల్ యాదవ్ తో పాటు తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గ్రామాలలో హారతులతో స్వాగతం పలికిన మహిళా సోదరులుతలకొండపల్లి మండలంలో గట్టు ఇప్పలపల్లి చౌదర్పల్లి వెల్జాల్ తలకొండపల్లి మండల కేంద్రంలో పర్యటన చేస్తూ ఇంటింటి ప్రచారం చేసి కెసిఆర్ బరస పథకాలను వివరిస్తూ ప్రజలను ఓటేసి గెలిపించాలని అభ్యర్థి జయపాల్ యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్.మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవు మండల రైతు సమన్వయ అధ్యక్షులు నరసింహ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపిటిసిలు సింగల్ విండో డైరెక్టర్లు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకుడు యువకులు పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# దేవరకొండ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ పార్టీ

### దేవరకొండ జిల్లాను చేయడంలో వెనుకంజ వేసిన బీఆర్ఎస్ నాయకులు

## అక్రమంగా భూములు,ఆస్తులు
## మలుపు కోవడమే దేవరకొండ ఎమ్మెల్యే లక్ష్యం
## దేవరకొండలో బిజెపి గెలిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



ప్రజా ఆశీర్వాద సభలో ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాలునాయక్:

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఉద్యోగాలు నియామకాలు ఒక కేసీఆర్ కుటుంబానికి తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాదని కెసిఆర్ కుటుంబాలకి నిధులు నియామకాలు వర్తిస్తాయని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ హాజరయ్యారు. ఈ ఆశీర్వాద సభలో ఉప ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో మేడిగడ్డ కాలేశ్వరం నాసిరక పనుల వల్ల కూలిపోయే దిశలో ఉందని ఇలాంటి అసమర్థత ముఖ్యమంత్రి పాలనను ప్రజలు తిరస్కరించబోతున్నారని ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శ్రీశైలం ఎడమ కాలువ ద్వారా నీళ్లు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండి పడ్డారు. దేవరకొండ నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాల నుండి అక్రమంగా వారి సొమ్మును లాక్కొని 500 ఎకరాల ఆస్తులను కొనుగోలు చేశారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎప్పటికీ తిరిగి అధికారంలోకి రాలేక చతికలబడిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో వారికి తెలియదని ఆయన అన్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లాలూ నాయక్ ను దేవరకొండ నియోజకవర్గం లో నియోజకవర్గ ప్రజలు లాలూ నాయకు అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఉంటే రాష్ట్రాన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడపడానికి సులువుగా ఉంటుందని ఆయన ప్రజలకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు చూస్తారని ఆయన తెలియజేశారు. బిజెపి విజయం సాధిస్తే పెట్రోల్ పై 15 రూపాయల తగ్గింపు ఉంటుందని, తెలంగాణ మహిళా సోదరులకు సంవత్సరంలో ఉచితంగా నాలుగు సిలిండర్లను అందజేస్తామని, తెలంగాణ పుట్టిన ఆడబిడ్డకు 2 లక్షల రూపాయలు ఇస్తామని, రైతుకు మద్దతు ధర క్వింటాలుకు 3100 చెల్లిస్తామని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాది అమరవీరులు ప్రాణత్యాగాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ వచ్చింది తప్ప కెసిఆర్ కాంగ్రెస్ కలిసి ధర్నాలు చేపడితేనే తెలంగాణ రాలేదని బిజెపి ఆధ్వర్యంలో సకలజనుల సమ్మె నిర్వహిస్తేనే తెలంగాణ రాష్ట్రం రూపాంతరం చెందిందని ఆయన తెలియజేశారు.దేవరకొండ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించే అంశాలను బిఆర్ఎస్ పార్టీ పలుమార్లు దూరుసుగా ప్రవర్తించిందని దానికి కారణం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులే కారణమని ఆయన తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో కేతావత్ లాలు నాయక్ ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి బహుమతిగా దేవరకొండ జిల్లాను దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు నరేంద్ర మోడీ సారథ్యంలో అమలవుతుందని ఆయన అన్నారు.దేవరకొండ నియోజకవర్గన్ని గత నాయకులు ఏలిన కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు దేవరకొండ నియోజకవర్గం దేవరకొండ గిరిజన ప్రాంతంగా ఉన్నప్పటికీ అభివృద్ధిని పదంలో నడిపించదానికి ఏ నాయకుడు ఏ ఎమ్మెల్యే చొరవ తీసుకోలేదని చిన్నచిన్న మండలాలుగా ఉన్న కొన్ని జిల్లాలుగా ఏర్పాటయితే దేవరకొండ నియోజకవర్గం ఇంత పెద్ద నియోజకవర్గాన్ని జిల్లా చేయడంలో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూర్తిస్థాయిలో విఫలమయ్యారని దేవరకొండ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ మండిపడ్డారు. ప్రజా ఆశీర్వాద సభ లో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావతు లాలు నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతం వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశానని చెప్పి నా మాటలు బూటకపు మాటలే తప్ప అభివృద్ధి అనే పదానికి దేవరకొండ నియోజకవర్గం ఆమడ దూరంలో ఉందని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ప్రతి మండలాలలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడ అభివృద్ధి చేసిందో తెలపాలని ఆయన అన్నారు.

దేవరకొండ నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సిపిఐ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన రవీంద్ర కుమార్ గడచిన పది సంవత్సరాలలో భారీగా భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం, ప్రజల ఆరోగ్య పరిస్థితులు లను పట్టించుకోకుండా ప్రజల నివాస గృహాలకు వ్యతిరేకంగా గృహ సముదాయాలలో కంకర మిల్లును నడపడం ఆయనకే చెల్లింది. దేవరకొండ నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే నియంత పాలనకు శ్రీకారం చుడుతున్నారని అధికారులను ఆయా శాఖల ఉద్యోగులను కూడా తన కను సైగలతో నియంత పాలన నియోజకవర్గంలో కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టును శంకుస్థాపనకే పరిమితం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు తప్ప ఆయన చేసేదేమీ లేదు అంటూ ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో పన్నులను చేపట్టకపోవడం సకాలంలో ప్రాజెక్టుల పనులు పూర్తి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే ఎందుకు చొరవ తీసుకోవట్లేదని ఆయన ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పనిచేస్తున్న రవీంద్ర కుమార్ కు చిత్తశుద్ధి ఉంటే దేవరకొండ నియోజకవర్గాన్ని జిల్లాగా ఎందుకు చేయడం లేదని దేవరకొండ నియోజకవర్గం లో ఒక మహిళా డిగ్రీ కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని, పాలిటెక్నిక్ కాలేజీలు కూడా ఎందుకు తీసుకురాలేకపోయారని ఆయన ప్రశ్నలను సంధించారు. భూములపై కమిషన్లపై ఉన్న శ్రద్ధ చదువుకునే విద్యార్థులకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఎందుకు మక్కువ చూపట్లేదని ఆయన ప్రశ్నించారు. దేవరకొండ నియోజకవర్గం గిరిజన బిడ్డలు ఉద్యోగాలు లేక హైదరాబాదు నగరాలలో కూలీలుగా మిగిలిపోయారని ఆయన మద్దిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పనిచేసిన బాలు నాయక్ కండువాలను మార్చడమే తప్ప దేవరకొండ నియోజకవర్గం ఎక్కడ ఏ దశలను మార్చలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కుమ్ములాట ఎప్పటికీ ఉంటుందని ఆయన అన్నారు. దేవరకొండకు పట్టుకున్న ఇద్దరి నాయకుల దరిద్రం పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని తెలిపారు. ఈరోజు నేను ప్రజాసేవ చేయడానికి రెండు లక్షల ఉద్యోగం వదులుకొని మీ మధ్యకు వచ్చానని నాకు సంపాదన ముఖ్యం కాదని దేవరకొండ ప్రాంత అభివృద్ధి ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.ప్రస్తుత ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ గెలిపిస్తే దేవరకొండను జిల్లాగా చేస్తానని జడ్చర్ల నుండి మాచర్ల వరకు రైలు మార్గాన్ని ఇస్తానని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నూతనంగా నిర్మిస్తానని వెనుకబడిన వర్గాల కోసం సొంతంగా వారికి ఉచిత శిక్షణ కేంద్రాన్ని వసతిగృహాన్ని ఏర్పాటు చేస్తానని అలాగే దేవరకొండ నుండి మద్దిమడుగు వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేస్తానని నిరుద్యోగులకు దేవరకొండ నియోజకవర్గం లో ఉద్యోగాల కోసం కంపెనీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.దేవరకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. నాకు డబ్బులు ముఖ్యం కాదని దేవరకొండ అభివృద్ధి ముఖ్యమన్నారు. దేవరకొండ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ప్రతి గ్రామాన్ని ప్రతి మండలాన్ని ప్రతితాండాని అభివృద్ధి పథంలో నరేంద్ర మోడీ సారాధ్యంలో దేవరకొండ నియోజకవర్గం పూర్తిస్థాయిలో మార్చేస్తానని ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క అవకాశం బిజెపి పార్టీ కి ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. దేవరకొండ నియోజకవర్గం లో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుపై ఓటు వేసి లాలూ నాయక్ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమసగర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ ఆర్ ప్రదీప్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సురేష్, గార్లపాటి జితేందర్ రెడ్డి, చనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వినోద్ రాథోడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దావా శ్రీనివాసులు, చికోటి ప్రవీణ్ కుమార్, జల్దా భాస్కర్, మలిగిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు నక్క వెంకటేశ్వర్లు, వనం పుష్పలత, ఏటి రాధిక, వానం మౌనిక, జనసేన నాయకులు చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరూ..... శాసించూ

వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 28ఎన్నికల ప్రచారానికి ఎండ్ కార్డ్ పడింది. మైకులన్నీ మూగబోవడంతో తెలంగాణ సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. అయితే ఈసీ మాత్రం యాక్టివ్ మోడ్‌లోకి వచ్చింది. ప్రచార గడువు ముగియగానే సీన్‌లోకొచ్చిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్.. ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. పార్టీలు ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని ఆదేశించారు. రాబోయే 48 గంటల పాటు ఎలక్షన్ ప్రచారం డిస్‌ప్లే చేయకూడదని.. టీవీల్లో ఎలాంటి రాజకీయ ప్రకటనలు చేయొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. ఒకే ప్రాంతంలో ఐదుగురి కంటే ఎక్కువ గుమిగూడితే కఠిన చర్యలు తప్పవు. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం కల్పించనుండగా.. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం అమలులో ఉంటుంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టమైన ప్రచార పర్వం కూడా ముగిసింది. చివరి రోజైన మంగళవారం ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు తమ ప్రచారాన్ని హోరెత్తించారు. రోడ్ షో లతో హడావుడి చేశారు. మరొక్క రోజు గడిస్తే.. ఏ పార్టీ భవితవ్యం ఏంటనేది ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంటుంది. డిసెంబర్ 3న ఇక తెలంగాణను ఏలేది ఏ పార్టీ అనేది తేలిపోతుంది. ఓటర్లు ఎవరిని దీవిస్తారు? ఎవరికి పట్టం కడతారు? అనే అంశంపై ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు రాజకీయ నేతలు. అయితే, అంతకంటే ముందుగానే జనం నాడి ఏంటి? ప్రజలు ఎవరి వైపు ఉన్నారు? ఏ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు? అనే అంశాన్ని తేల్చేందుకు అనేక సంస్థలు సర్వేలు నిర్వహించాయి. ప్రజల మూడ్ ఏంటో తెలుసుకుని,వారు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారో నిర్ధారించలేకపోతున్నారు. తెలంగాణను ఏలే రారాజు ఎవరనేది వారి జాతకాలు ఓట్లు వేసే ప్రజలే నిర్ణయిస్తారు. అప్పటివరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యం గా నిశ్శబ్దం వహించి వేచి చూడాల్సిందే......



## యువసేన అధ్యక్షులు ఆధ్వర్యంలో యువసేన ఉపాధ్యక్షులు సాయి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో పంతంగి వెంకటేష్ యువసేన అధ్యక్షులు వెంకటెష్ గౌడ్ ఆధ్వర్యంలో యువసేన ఉపాధ్యక్షులు పంతంగి సాయి ప్రసాద్ గౌడ్ జన్మదిన వేడుకలు యువసేన అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం యువసేన అధ్యక్షులు కష్టాల్లో ఉన్న సభ్యులకు ,గ్రామ ప్రజలకు అందుబాటులో నా వంతు సహాయ సహకరాలు అందజేస్తున్నామని తెలిపారు.ఇక ముందు కూడా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెడిక రాజశేఖర్, పంతంగి ప్రవీణ్,ప్రశాంత్,ముకేష్,రజినీకాంత్,లడ్డు,భరత్,సాయి,అజయ్ యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 28 నవంబర్‌భీమదేవరపల్లి: నిరంకుశ విధానాలు పాటిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రకాష్ అన్నారు మంగళవారం నాడు గట్ల నర్సింగాపూర్ ముస్తఫాపూర్ కొత్తకొండలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు



## సికింద్రాబాద్ లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి .తార్నాక డివిజన్ లో భారీ బైక్ ర్యాలీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28... సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ను గెలిపించుకోవడానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, యువ నాయకులు త్రినేత గౌడ్ తో కలిసి తార్నాక డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు.సిఎం. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తి వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## పడమటి తాండ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక..

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినద

### కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 28తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తాండ అధికార పార్టీ సర్పంచ్ బుజ్జి కృష్ణ మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదనీ ఎక్కడేసిన గొంగ్గడి అక్కడే అన్నట్లు ఉందని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాద్యమనీ నిర్ణయం తీసుకున్నామనీ సర్పంచ్ బుజ్జి కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త, అభిమానులు ఎల్లుండి జరగబోయే ఎలక్షన్‌లో చేతి గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలు ఆకాంక్ష నెరవేరే దిశగా నేను కృషి చేస్తానని ప్రజలందరూ నాకు అండగా నిలిచి కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాద్యమనీ ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలకు రెండు రోజుల్లో చరమగీతం పాడటం ఖాయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేష్, పాండు,దేవ్య,గిరి ,రవి,బాస్కర్,దలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## అక్రమ మద్యం పట్టివేత కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కట్కం గంగరాజం(53) అనే వ్యక్తి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం అమ్ముతుండగా, అతని వద్ద నుండి 30 లీటర్ల మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్టు రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు




## బడే నాగజ్యోతి నీ అధిక మెజారిటీ తో గెలిపించండి

### కాంగ్రెస్ గెలిస్తే నక్సలైట్ల రాజ్యం ఎమ్మెల్సీ పోచపల్లి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిది నవంబర్ 28బిఆర్ఎస్ పార్టీలో కేసీఅర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటేసి బడే నాగ జ్యోతిని గేలిపించాలని ఎమ్మెల్సీ పొచం పల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ అభ్యర్థి గత ఎన్నికల్లో ఏమీ మాట్లాడారో గుర్తు పెట్టుకోవాలని, కేసీఅర్ ఏమీ హామీ ఇచ్చారో ప్రజలు గమనించాలని కోరారు.హామీలు ఇవ్వాకున్నా , బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలవకున్నా జిల్లా ఏర్పాటు చేశామని అన్నారు.మెడికల్ కాలేజీ,100 పడకల ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్,మల్ల%శీ% పల్లి మండలం ఏర్పాటు, మున్సిపాటి ఏర్పాటుకు నిర్ణయం వంటి హామీలు ఎలక్షన్ల లో ఇవ్వకున్నా అమలుంచేసామన్నారు.గిరిజన, గిరిజనేతరులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు.రెండు సార్లు కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారనీ, ఈ సారైనా బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి కోసం భారీ మెజార్టీ తో గేలిపించాలని కోరారుబిఆర్ఎస్ ను గెలిపించక పోతే 24 గంటల కరెంటు రాదనీ,నక్సలైట్ల రాజ్యం వస్తుందనీ, అభివృద్ధి అగిపోతుందనీ అన్నారు. నవంబర్ 30 న ప్రతీ ఒక్కరూ తప్ప నిసరిగా అన్ని రకాలుగా తెలివైన ములుగు నియోజక వర్గ ప్రజలు ఓటింగ్ మిషన్ పై గల 3 వ నంబర్ బడే నాగ జ్యోతి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.నాగ జ్యోతి: ములుగు నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ప్రభాకరన్న బిడ్డగా నాకు ప్రజల ఆశీస్సులు నాకు నవంబర్ 30 న జరిగే ఎలక్షన్ల లో కారు గుర్తుకు ఓటేసి మీ బిడ్డగా నాకు ములుగు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేసీఅర్ అద్వర్యంలో జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్లడం జరిగిందన్నారు.ఇక్కడ ఎమ్మేల్యే గా ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కేసీఅర్ అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ములుగు జిల్లాకు సహకరించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించారని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థినైన నన్ను ఈసారి గెలిపించి ఇంకా నియోజకవర్గ అభివృద్ధికి కేసీఅర్ అధ్వర్యంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి ఈ ములుగు జిల్లా కు సేవ చేసే భాగ్యం నాకు అందించాలని కోరుతున్నానన్నారు. ప్రజలే నా ఆస్తి,ప్రజలే నాకు అన్నా తమ్ములు నాకు ఓటేసి నన్ను గెలిపించి ములుగు జిల్లా అభివృద్ధిలో పాలు పంచుకునేలా ములుగు నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారాం నాయక్ ,జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ పోరిక గోవింద నాయక్ సాంబారి సుబ్బారావు పాల్గొన్నారు.

# దేవరకొండలో పార్టీల ధన పంపిణీ విరాటపర్వం

### దేవరకొండ నియోజకవర్గం లో

### ఓటర్లను కొనుగోలు చేసేందుకు కోట్లల్లో ఖర్చు

### ధన ప్రవాహనే లక్ష్యంగా రాజకీయ నాయకుల పదవి వ్యామోహం



దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం నేటితో ముగుస్తుండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు వాళ్ళ నాయకులు ఇన్నాళ్లు చేసిన ఎన్నికల ప్రచారంతో అభ్యర్థుల గెలుపులపై ఓ నిర్ణయానికి వచ్చారు. అందులో భాగంగానే ఓటరును ఆకర్షించేందుకు డబ్బులిచ్చి ఓట్లు వేయించుకునేందుకు నేతలు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.దేవరకొండ నియోజకవర్గంలో తమకు అనుకూలమైన వాతావరణం కల్పించిన డబ్బుల పంపిణీ తో ఎక్కడ ఓటర్లు మనసు చెదిరిపో తుందోనని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. అందుకే ఓటర్లకు డబ్బులు పంచాలని, అన్ని ప్రధాన పార్టీల నాయకులుఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.. ఇందులో పక్క పార్టీ వాళ్ళు ఓటుకు ఎంత డబ్బు ఇవ్వన్నారో దాని కంటే కొంత ఎక్కువ డబ్బు ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని మరొక పార్టీ పన్నాగం పన్నుతున్నట్లు ప్రచారం.ఇప్పటికే ఓ పార్టీ ఓటుకు రూ 2000లు ఇవ్వడానికి సిద్ధమైనట్లు సమాచారం.. ఆ క్రమంలోనే మరొక పార్టీ రూ. 2500 నుంచి 3000 ఇవ్వడానికి కూడా వెనకడుగు వేయకుండా ఉండాలనే వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ప్రధాన పార్టీలు1 లక్ష నుంచి 1.50 లక్షల వరకు ఓట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధపడ్డట్టు సమాచారం..ఓటర్లకు పెంచాల్సిన డబ్బులు ఇప్పటికే క్షేత్రస్థాయిలోకి డంపు చేసినట్లు సమాచారం. డబ్బులు ఇచ్చే ముందు పార్టీతో సంబంధం లేకుండా అందరికీ సొమ్ము ముట్టు చెబితే ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని భావంలో ఇరు పార్టీల అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం.ఇదే కాకుండా ఇప్పటికే గ్రామాలలో మద్యం సీసాలు కూడా డంపు చేసినట్లు తెలుస్తోంది.15 రోజులుగా డబ్బుల ఖర్చుకు ఇష్టం లేని నేతలు ఈ రెండు రోజుల్లో ఎంత సొమ్ము ఖర్చు అయినా సరే తాము గెలవాల్సిందేనని పట్టుదలతో ఉన్నట్లు సమాచారం.నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో గ్రామాలలో ఓటర్లకు పంచేందుకు ఓ పార్టీ సకాలంలో డబ్బు మద్యం చేయడం లేదని ఆ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ప్రచారంలో భాగంగా ఇప్పటికే తమ సొంత డబ్బులను ఖర్చు చేశామని తమ గోడును వెల్లడిస్తున్నారు. సమయం లేకపోవడంతో సకాలంలో గ్రామాలకు డబ్బులు అందకపోతే ఆ పార్టీకి ఓటింగ్ శాతం తగ్గిపోతుందన్న అపోహతో నాయకులు కార్యకర్తలు ఎలాగైనా ఓటర్లను ఆకర్షించేందుకు వారి ముఖ్య నాయకులతో చర్చలు జరిపి డబ్బు అందజేయాలని ముఖ్య నాయకుల కాలా వేల పడుతున్నారు. కొన్ని గ్రామాలలో వలస వెళ్లిన వారికి వారు నివసిస్తున్న పట్టణాలకు వెళ్లి మరి ఓట్లను అభ్యర్థిస్తూ మందు చెందు విందులతో ఓటర్లను ఆకర్షించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నారు. వారికి రవాణా ఖర్చులను కూడా ఆన్లైన్లోనే సమర్పిస్తూ కచ్చితంగా మా పార్టీకి ఓటు వేసి మా ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు.దేవరకొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందన్న వారం రోజుల క్రితం నుండి ఓ పార్టీ నాయకులు పట్టణంలోని ప్రధాన కులాల పెద్దలను రహస్య సమావేశాలు నిర్వహించి వారికి తాయిలాలను ప్రకటించి వారి పూర్తిస్థాయి మద్దతును తమకే ప్రకటించాలని హామీలను కూడా తీసుకుంటున్నారు. ఆ కులాల పెద్దలకు వారు కోరుకున్న తాయిలాలను అందజేయడంతో పాటు వారు ఓటు బ్యాంకు ను కూడా ఒక ధర నిర్ణయించి వారికి ప్యాకేజీలను అందజేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కులాల వారీగా వారి వారి గ్రామాలలో పట్టణాలలో దావతులను మద్యాన్ని ఏర్పాటు చేసి, కుల సంఘాలతో తీర్మానం చేయించుకొని ఆ కులస్తుల ఓట్లను తమ పార్టీకి వేయాలని అంగీకారం చేసుకున్నట్లు వినికిడి. దేవరకొండ పట్టణంలో పట్టు కోల్పోకుండా ఉండటానికి ఎటువంటి వాటికైనా సిద్ధంగా ఉండేలా కార్యకర్తలు నాయకులు రంగాన్ని సిద్ధం చేసుకున్నారు. గురువారం నాడు జరగబోయే పోలింగ్ కు ఒక్కరోజు మాత్రమే ఉండటంతో దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 100 కోట్ల రూపాయలు ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే దేవరకొండ నియోజకవర్గం లో ప్రచారం ప్రారంభం నుండి ముగింపు వరకు పోలింగ్ జరిగిన తర్వాత ఫలితాలు వెల్లడైన తర్వాత మొత్తంగా చూసుకుంటే దేవరకొండ నియోజకవర్గం లో దాదాపుగా ఒక్కొక్క రాజకీయ పార్టీ సుమారుగా 80 నుంచి 120 కోట్లు ఖర్చు చేస్తుందని అంచనా. ఎలక్షన్ కమిషన్ ఓటర్లను ప్రభావితం చేసేందుకు రకరకాల ప్రకటనలు చేసినప్పటికీ ఓటరు ఓటుకు డబ్బుకు మద్యానికి బానిస గానే ఓటును అమ్ముకునే పరిస్థితిని తెచ్చిన ఈ రాజకీయ పార్టీలకు సమాధానం చెప్పే ఓటరే వీరి గెలుపోటములను నిర్ణయించే సమయం ఆసన్నమైనది ఇక వేచి చూడాలి గెలిచేది ఎవరో నిలిచేదెవరో..



## తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్

### గెలుపుకై కదిలిన బిఆర్ఎస్ మహిళా లోకం

అడ్డగూడూరు నవంబర్ 28 ( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ ని బ్యాలెట్ లో మూడో నెంబర్ కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం, వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆఖరి రోజున ముమ్మరంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

అడ్డగూడూరు నవంబర్ 28 వార్త మిర్రర్ న్యూస్అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూర్,కోటమర్తి, గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్క ప్రజలకి చేకూరుస్తాను. రోడ్డు సమస్య ఉన్న వాటిని వెంటనే పూర్తి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూర్ణచందర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు సోమయ్య నారాయణ, సోమయ్య, సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్‌ను గెలిపిస్తేనే మునుగోడు అభివృద్ధి సాధ్యం

### నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కూసుకుంట్ల

### గతంలో ఎమ్మెల్యేగా గెలిచి నాలుగు ఏళ్ల పాటు నియోజకవర్గాన్ని పట్టించుకోని నాయకుడు కోమటిరెడ్డి

### ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా?, ప్రజలను పట్టించుకోని నేత కావాలా?? ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలి

### బి ఆర్ ఎస్ నాయకులు పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్, ఎండి షరీఫ్



వార్త మిర్రర్ – సంస్థాన్ నారాయణపురం : మునుగోడు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే, మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్, ఎండి షరీఫ్ కోరారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ర్యాలీతో సంస్థాన్ నారాయణపురం గులాబీమయమైంది. ఈ సందర్భంగా పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్, ఎండి షరీఫ్ లు మాట్లాడుతూ మునుగోడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే నాలుగేళ్ల పాటు నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా, తన స్వలాభం కోసం శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారన్నారు. నియోజకవర్గాన్ని పట్టించుకోని నాయకుడు కావాలా?, లేకపోతే నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా అన్నది ఓటర్లు ఆలోచించి ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఏడాది క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించినందుకు, నియోజకవర్గ పరిధిలో దాదాపు 600 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశారన్నారు. సంస్థాన్ నారాయణపురం లోని ప్రతి అంతర్గత రోడ్డు సీసీమయం అయ్యిందంటే ఆ ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దేనని వారు అన్నారు.

# నేను రాలేకపోతున్నా... మీరు మార్పు తీసుకురండి



హైదరాబాద్/న్యూఢిల్లీ: తెలంగాణలో మార్పు కావాలని, ఆ మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటేయాలని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ కోరారు. ఈ మేరకు తెలంగాణ ప్రజలనుద్దేశించి మంగళవారం ఓ వీడియో సందేశం పంపారు. 'ప్రియమైన సోదర సోదరీమణులకు నమస్కారం. నేను మీ దగ్గరకు రాలేకపోతున్నా. కానీ మీరు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. మీకు ఓ విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. తెలంగాణ అమరవీరుల కలలు నెరవేరడం చూడాలనుకుంటున్నా. మనందరం కలసి దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చాలి. మీ కలలు సాకా రం కావాలి. ఒక మంచి ప్రభుత్వం రావాలి. సోని యమ్మ అని పిలిచి మీరు నాకు చాలా గౌరవప్రదమైన అమ్మ స్థానం ఇచ్చారు. మీ ప్రేమాభిమానాలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలంగాణ సోదరులు, అమ్మలు, బిడ్డలందరికీ నా విన్నపం. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ కి ఓటేయండి. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి. జై తెలంగాణ. జైహింద్.' అని ఆమె తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.